తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక


# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :69 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం సెప్టెంబర్ 03, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur







## సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు

సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ




2లో

## ఉత్తరాదిలో వర్ష బీభత్సం

పలు రాష్ట్రాల్లో వరదలతో అతలాకుతలం

ఢిల్లీని ముంచెత్తిన యుమునా వరదలు



2లో

## గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

నదుల అనుసంధానంతో రవాణా సులభతరం

రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల అభివృద్ధి

బల్క్ నుంచి కంటైనర్ కార్గోగా మారాలి

పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ప్రధానంగా దృష్టి

ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం,సెప్టెంబర్ 02(తెలుగు-వెలుగు):** ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నానని, గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మిగతా2లో...



ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి

వైఎస్ బాటలోనే తామూ ముందుకు వెళుతున్నా

వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం

వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్

సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత

## ఉచిత విద్యుత్ అంటే వైఎస్

ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే

**హైదరాబాద్,02(తెలుగు-వెలుగు):** రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలు చేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు మిగతా2లో...

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు



**హైదరాబాద్ :సెప్టెంబర్ 02(తెలుగు-వెలుగు):** తెలంగా ణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద మిగతా2లో...



ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా


## సిబిఐకి నో

తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్ :సెప్టెంబర్ 02(తెలుగు-వెలుగు):** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ మిగతా2లో...

## 5వేలమంది విఆర్‌వోలకు నియామక పత్రాలు

- 5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత



**హైదరాబాద్ :సెప్టెంబర్ 02(తెలుగు-వెలుగు):** నూతనం గా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు- చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు- చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికాఫరెన్స్‌లో రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.

బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి

## అడ్డంకులు

రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక

వైఎస్ వర్ధంతి సందర్భంగా పిసిపి నివాళి



**హైదరాబాద్ 02(తెలుగు-వెలుగు):** గవర్నర్‌ను కలిసేందుకు బిఆర్ఎస్ నేతలు వచ్చారు కానీ.. బిజెపి ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. గాంధీ భవన్‌లో మిగతా2లో...



2లో

## బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల

## యూరియా

సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ

5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి

అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 02(తెలుగు-వెలుగు):** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరి యాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, మిగతా2లో...

బుధవారం,
03 సెప్టెంబర్ 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## ఉత్తరాదిలో వర్ష బీభత్సం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 02(తెలుగు-వెలుగు):**ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. ఢిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివే శారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుద్రప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూధియానాలో అత్యధికంగా 216.70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపూర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హోశియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి. జమ్మూ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో వరదల్లో చిక్కుకొన్న 5 వేల మందిని, 300 మంది పారామిలటరీ దళాల సిబ్బందిని రక్షించామని సైన్యం తెలిపింది. పంజాబ్‌లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియాతో పాటు- ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో సమీక్షించారు. వరదల్లో నష్టపోయిన పంజాబ్, జమ్మూకశ్మీర్‌లను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీఇచ్చారు.

## బీఆర్‌ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్



**హైదరాబాద్ :సెప్టెంబర్ 02(తెలుగు-వెలుగు):** ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ అధికారికంగా బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టీ రవీందర్ రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు సోమ భరత్‌ప్రకటన విడుదల చేశారు. క్రమశిక్షణ ఉల్లంఘన కింద పార్టీ నుండి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. ప్రస్తుతం కవిత నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు.ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్‌ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని బీఆర్‌ఎస్ పార్టీ పేర్కొంది.కవిత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. పార్టీ లైన్ దాటి కవిత పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కేసీఆర్ వెంట దెయ్యాలు ఉన్నారని గతంలో ఆమె వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై కూడా బహిరంగ విమర్శలు చేశారు. తాజాగా కాళేశ్వరం రిపోర్టుపై స్పందిస్తూ.. హరీశ్‌రావు, సంతోష్ రావుపై ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. కవిత వ్యాఖ్యలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని భావించిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కవితను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో

(మొదటి పేజీ తరువాయి)

నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

(మొదటి పేజీ తరువాయి)



వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

## సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

**సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 02(తెలుగు-వెలుగు):** ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చి తి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానా ల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తో ందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించ దానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమీకాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

## గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

(మొదటి పేజీ తరువాయి)

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఏపీ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లింగ్ మౌలిక సదుపాయాల కల్పన, రోడ్- రైలు కనెక్టివిటీలపై సమావేశంలో చర్చించారు. పోర్టుల పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాలు, హింటర్ ల్యాండ్ కనెక్టివిటి, కార్గో రవాణా అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినళ్ల ఆధునీకరణ, కోల్డ్ చైన్ సదుపాయాలు, షిప్ బిల్డింగ్ మరమ్మతులు, ఎయిర్ కార్గో కనెక్టివిటీ- అంశాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలు, ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడుల గురించి సమావేశంలో ఆయన వివరించారు. ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్శిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ త్వరలో ఏర్పాటు- చేస్తామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునే అవకాశం ఉందన్నారు. పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ త్వరలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. విశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారు. దానికి అనుబంధంగా టౌన్ షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు- చెప్పారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా 10 వేల ఎకరాల భూమి ఈ అవసరాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 90 శాతం కార్గో అంతా బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం-టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినళ్లు ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారి-టైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ అంటే వైఎస్

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు-, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

## బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్‌ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్ప.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైఎస్ఆర్ తన కోరిక తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి. ఆ కోరిక తీరకుండానే ఆయన వెళ్లిపోయారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి పౌరుడు రాజశేఖరరెడ్డిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారు. రైతే ద్యేయంగా పాలన చేసినటు-వంటి గొప్ప వ్యక్తిఆ ఆయన. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌ను గుర్తుంచుకుంటారు' అని చెప్పారు. కేవీపీ రామచంద్రరావు, దానం నాగేందర్ మహానేత వైఎస్ఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు. వైస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. వైఎస్ఆర్ సతీమణి విజయమ్మ, కుమారుడు వైఎస్ జగన్, కోడలు వైఎస్ భారతిలు నివాళులు అర్పించారు. మత పెద్దలు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా వైసీపీ నేతలు మహానేతను స్మరించుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి

**హైదరాబాద్ :సెప్టెంబర్ 02(తెలుగు-వెలుగు):** లండన్‌లో జరిగిన వినాయక నిమజ్జనం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతిచెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య (23), ఉప్పల్‌కు చెందిన రిషితేజ (21)గా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు. నాదర్‌గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మల చిన్నకుమారుడు చైతన్య. బీ-టె-క్ పూర్తిచేసిన ఆయన.. ఉన్నత చదువుల కోసం 8 నెలల క్రితం లండన్ వెళ్లాడు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి బయల్దేరారు. తిరిగి వస్తున్న సమయంలో వీరి కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషితేజ మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం రాత్రి కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వీరి మృతితో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ ఘటనతో చుట్టుపక్కల వారు కూడా కన్నీరు మున్నీరయ్యారు.

## జిబిఆర్ విద్యార్థులకు అభినందనలు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి):**ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలం "చేవూరు"లో జరిగిన 11 వ ఏపీ స్టేట్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025-26 టోర్నమెంట్లో బిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి బి ప్రసన్న భార్గవి తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ తరపున తృతీయ స్థానాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించారని ప్రిన్సిపల్స్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, పి ఆర్ ఎల్ స్వామి తెలిపారు. గత నెల 29 నుండి 31 వ తేదీ వరకు గవర్నమెంట్ జరిగినట్టు ప్రిన్సిపల్ తెలిపారు.అదేవిధంగా యానాం బాల్ బ్యాడ్మింటన్ ఓపెన్ టోర్నమెంట్లో వి హేమంత్ దుర్గాప్రసాద్ తమ ప్రతిభ కనబర్చి ఓపెన్ టోర్నమెంట్లో జిల్లా జట్టు మొదటి స్థానాన్ని సాధించడంలో కీలకంగా వ్యవహరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బి ప్రసన్న భార్గవి, వి హేమంత్ దుర్గ ప్రసాద్ ను జిబిఆర్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎంవివి రామారెడ్డి (మహేంద్ర), హరినాథ్ రెడ్డి, కె రాజు, టి విజయ్ బర్న, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి సెప్టెంబర్ :2**జహీరాబాద్ మండలం మల్చల్మా గ్రామం లోని ఈరన్న వాగు ప్రాజెక్ట్ అలుగు వద్ద ఉన్న డివైడింగ్ వాల్ కోతకు గురి కావడంతో ఇరిగేషన్ అధికారులు గ్రామస్థుల సహకారంతో గండి ఏర్పడిన ప్రాంతాన్ని పూడ్చి వేశారు.ఇసుక బస్తాలు వేసి జేసీబీ సహాయంతో కోతకు గురైన ప్రాంతాన్ని పూడ్చివేసి రిస్టోర్ చేశారు.ఈ కార్యక్రమం లో మల్చల్మా మాజీ సర్పంచ్ పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయకుమార్, డిప్యూటీ ఇ ఇ రేఖ, ఏ ఇ ఇ లు పాండు, జానకిరామ్, శ్రీనివాస్, రవీందర్, వర్క్ ఇన్స్పెక్టర్ లు రఘు, ప్రసాద్, లస్కర్లు పాండు, చోటు, నగేష్, మల్లప్ప, సంగన్న తదితరులు పాల్గొన్నారు

## శాంతి, ఐక్యతతో పండుగలో పాల్గొనాలి :పాతదొడ్డివిష్ణువర్ధన్ రెడ్డి...

**సదాశివపేట సెప్టెంబర్ 2 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట సిద్దాపురంలో వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని ఆరవ రోజు... సదాశివపేట సిద్దాపురం సంగారెడ్డి నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దాపురం పాతదొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సదాశివపేట సిద్దాపురం కి చెందిన కాంగ్రెస్ యువనాయకుడు పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. ప్రశాంత వాతావరణంలో.. భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మచ్చేందర్. అయూబ్ భాష. తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు చేయూత: బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని బాలనగర్ కూకట్పల్లి మండలాల్లో సుమారు 163 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. కోటి 63 లక్షల 18 వేల 908లు విలువగల చెక్కులను ఆయన మంగళవారం రోజున ఆయా మండల కార్యాలయాల్లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

**● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి**



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**పేదలకు సంక్షేమం, రాష్ట్రానికి అభివృద్ధి సమపాలనలో చేసి రాష్ట్రానికి రారాజుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలిచారని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కొనియాడారు.నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే సత్తి అన్నారు. మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అనపర్తి కెనాల్ రోడ్డు, బిక్కవోలు, పెదపూడి మండలం గొల్లల మామిడాడలో గల ఆయన విగ్రహాలకు అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. మీ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శనీయులని తండ్రి ఆశయ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.కాగా గొల్లల మామిడాడలో వైయస్సార్ వర్ధంతి పురస్కరించుకొని పార్టీ నేత చింతా దొరబాబు ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, నల్లమిల్లి మురళీమోహన్ బాల కృష్ణారెడ్డి,వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి, సర్పంచ్ వారా కుమారి, ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి (పొలమూరు), కొండేటి భీమేష్, కర్రి దాసు, గుంటూరు శ్రీను, గుత్తుల రమణ, మేడపాటి తాతారెడ్డి, అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంపీపీ కేతా తులసి, అనపర్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, మండ రాజారెడ్డి, సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, మోహన్ రెడ్డి, గొలుగూరి మురళీ కృష్ణారెడ్డి, సుందరం, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి నల్లమిల్లి విజయ్ రెడ్డి,కర్రి శ్రీ వెంకటరెడ్డి, పోతుల ప్రసాద్ రెడ్డి, బుద్దాల కన్నారావు, యమసాని రవీంద్ర పాపారెడ్డి, కోరుకొండ నాగేశ్వరరావు, బుద్దాల శ్రీను, యమసాని సుదీప్, తాళ్ల నిరంజన్ రెడ్డి ఇంకా పలువురు నేతలు, మహిళా నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శక్తి సదన్ లో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**సంగారెడ్డి సెప్టెంబర్ 2 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా బీరం గూడలోని శక్తి సదన్ లో నిర్వహించబడింది.ఈసందర్భంగా శ్రీమతి సౌజన్య సెక్రటరి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి శక్తి సదన్‌ను సందర్శించారు. భవిష్యత్తులో సక్రమమైన మార్గంలో ముందుకు సాగేందుకు వారికి అవసరమైన చట్టపరమైన సహాయం, మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.అదేవిధంగా సౌజన్య మాట్లాడుతూ, మహిళలు బాలికలు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, నైపుణ్యాలు, వృత్తి అభివృద్ధి ద్వారా సమాజంలో తమ స్థానం సంపాదించుకోవాలి. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు, రక్షణ పథకాల సమాచారం అందుబాటులో ఉంది. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి అనిసూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, శక్తి సదన్ హెూమ్ ఇన్‌చార్జ్ సుజాత,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీనటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను పవన్ కళ్యాణ్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద కేక్ కట్‌చేసిన అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 55 మంది వరకు పాల్గొని రక్తదానం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ సేవా సమితి ఆధ్వర్యంలో పేరుపేరునా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , పవన్ కళ్యాణ్ సేవా సమితి అధ్యక్షులు, తెలంగాణ జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ దేగల రామచంద్ర రావు, మండల అధ్యక్షుడు ఇస్లావత్ వినోద్, పట్టణ అధ్యక్షులు దామెర అయ్యప్ప, ప్రధాన కార్యదర్శి మల్లం రామకృష్ణ, డాక్టర్ విజయకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ భద్రాచలం శ్రీనివాస్, ప్రేమ్, శ్రీను, ఆనంద్, స్వామి, సాయి, కుమార్ స్వామి, పవన్ కళ్యాణ్ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ పోస్టర్ ఆవిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**సికింద్రాబాద్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 2** :ఫిల్మ్, టెలివిజన్ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి సత్కరించడానికి ఎఫ్ టీ పి సి -ఇండియా (ఫిల్మ్ టెలివిషన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తున్న గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ 2025 ఈ నెల 19న బేగంపేట కంట్రీ క్లబ్‌లో వైభవంగా జరగబోతున్నాయి.ఈ అవార్డుల వేడుకకు సంబంధించిన పోస్టర్‌ను నేడు హైదరాబాద్ హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "ఇలాంటి అవార్డులు సమాజానికి విశేష కృషి చేసిన వ్యక్తులను ప్రోత్సహించడమే కాకుండా, తదుపరి తరాలకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తాయి. ఎఫ్ టీ సి పి సి ఇండియా చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం" అని పేర్కొన్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎఫ్ టీ పి సి ఇండియా తెలంగాణ మీడియా చైర్మన్ కిరణ్ బెజాడి, మీడియా డైరెక్టర్ మున్నూరు చందు, బృంద సభ్యులు స్మిత, దీపిక, ఉమా మహేశ్వరి పాల్గొన్నారు. అవార్డుల ప్రదానోత్సవానికి సినీ, టెలివిజన్, మీడియా రంగ ప్రముఖులు, సామాజిక రంగంలో విశిష్టమైన సేవలందిస్తున్న పలువురు పాల్గొననున్నారని నిర్వాహకులు తెలిపారు.ఎఫ్ టీ పి సి ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అవార్డులు, హెల్త్, ఎడ్యుకేషన్, ఎన్విరాన్‌మెంట్, సోషియల్ సర్వీస్, బిజినెస్, మీడియా, ఫిల్మ్ %ఒ% టెలివిజన్ వంటి విభాగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వ్యక్తులకు ప్రదానం చేయనున్నారు అని తెలిపారు.

## ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గణపతికి ప్రత్యేక పూజలు



**సదాశివపేట సెప్టెంబర్ 2 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట హనుమాన్ నగర్ లో వీరాంజనేయ మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గణేశానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక విగ్రహ దాత మినేపల్లి అనంతయ్య బ్రదర్స్ కు, అన్నప్రసాద నిర్వహించిన అంజిరెడ్డి కి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతోసస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం గణేషన్ కి మహా హారతి, అన్నప్రసాద కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎన్నేపల్లి జుట్టు సందీప్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 తెలుగు వెలుగు :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంలో ఆయన అభిమానులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లో మూడో వార్డు కు చెందిన జుట్టు సందీప్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ చేసి పవన్ కళ్యాణ్ పై తనకున్న అభిమనాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా జుట్టు సందీప్ మాట్లాడుతూ చిన్ననాటి నుండి తనకు పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానమని తనలో ఉన్న పట్టుదలతో డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగి పేద ప్రజలకు సేవ చేయడం ఎంతో గర్వకారణమని.నేటి యువతకు పవన్ కళ్యాణ్ ఆదర్శం అయ్యాడని రాబోయే రోజుల్లో ఒక్కసారైనా పవన్ కళ్యాణ్ ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తాను అని చెప్పారు.ఆయనపై ఉన్న అభిమానంతో తన ఇంటిపై జనసేన గుర్తును వేయించుకున్నానని తెలిపారు.తాను ఉన్నంత కాలం పవన్ కళ్యాణ్ ప్రతి పుట్టినరోజు ఘనంగా జరుపుతనని పవన్ కళ్యాణ్ పై ఉన్న ప్రేమని చాటుకున్నాడు.

## వైఎస్ఆర్‌కు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే జారె



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి వైఎస్ఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్మరణీయులుగా నిలిచిపోతారన్నారు. ఆయన చేపట్టిన ప్రజాకర్షక పథకాలు రైతు పేదల సంక్షేమం పట్ల వారు అందించిన ప్రోత్సాహం, ఆరోగ్య శ్రీ, 108 లాంటి పథకాలు ఆయనను శాశ్వతంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయేలా చేసాయన్నారు. మనమంతా ఆయన ఆలోచనలను సిద్ధాంతాలను అనుసరించి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం కర్తవ్యం గా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా..

**పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్స్ విడుదల చేయాలి.**

**తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిని కేటాయించాలి**

**పెండింగ్లో ఉన్న మిస్కాస్ పోటిక్ చార్జీలను విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్**







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 తెలుగు వెలుగు** :పెండింగ్ స్కాలర్షిప్ ఫీజురియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజుకుమార్ గౌడ్,అక్బర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని,తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి నీ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ తో సంబంధం లేకుండా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాలకు భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కి సొంత భవనాన్ని నిర్మించాలి , సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు కట్టించాలని , ప్రభుత్వ పాఠశాలలో అక్షయపాత్ర ఆహారం సరిగ్గా ఉండడం లేదని దాని తొలగించి పాఠశాల వద్దనే వండి విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, జిల్లా కమిటీ సభ్యుడు రాకేష్, అభిషేక్ నాయకులు అనిల్, సమీర్ అఖిల్, మేఘమాల,మానస తదితర విద్యార్థులు పాల్గొన్నారువిద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** గ్రామ పంచాయతీ కార్మికులకు 2నెలల పెండిరగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, జీవో 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది అందరిని రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకువచ్చి వేతనాలు పెంచాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బంది కి ఉద్యోగ భద్రత కనీస వేతనాలు అందజేస్తామని హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ఇంతవరకు గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలు ప్రభుత్వం గుర్తించకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్మికులకు హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కేటగిరి వారీగా వేతనాలు పెంచాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసుపాక నరసింహారావు, కోడిమి వినోద్, చందా రామారావు, వెంకయ్య, మహేష్, విజయ్, రంగారావు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తదితరులపై కేసు నమోదు

**అంజయ్యతో పాటు మరో 18 మంది పేర్లు గుర్తింపు**

**ఆందోళన చేపట్టిన నాయకులందరిపై కేసు నమోదు**

షాద్ నగర్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ మరో పద్దెనిమిది మందిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల అనుమతి తీసుకోకుండా పట్టణ చౌరస్తాలో ఆందోళన నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కల్పించడం, తదితర అంశాలను పల్లెల్లోకి తీసుకొని పోలీసులు కేసు నమోదు చేశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరింది. ఈ అంశంపై షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలో బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి పోలీసులు నుండి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. ఇందులో భాగంగానే ధర్నా కార్యక్రమానికి ముందస్తు అనుమతి తీసుకోకపోవడం, ట్రాఫిక్ జామ్ కారణంగా ప్రజలకు నానా ఇబ్బందులు కలిగించారనే ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో పాటుగా మరో 18 మందిని గుర్తించి వారి పేరు నమోదు చేశారు. ఇంకా ఈ ఆందోళనలో పాల్గొన్న వారిపై కూడా కేసు నమోదు అయిందని కేసు విచారణ జరుగుతుందని పోలీసులు పేర్కొంటున్నారు.



# రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా..?

**● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 తెలుగు వెలుగు** :కాళేశ్వరం ప్రాజెక్టు పైన,కెసిఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బి ఆర్ స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ ఆదేశాల మేరకు నల్ల వస్త్రాలు ధరించి బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్,బి ఆర్ స్ పార్టీ నాయకులతో కలిసి ఘోష్ కమిషన్ కాదు ఘోస్ట్ కమిషన్ అనే ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ వికారాబాద్ పట్టణంలోని తన నివాసం నుండి బయలుదేరిన వికారాబాద్ జిల్లా బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ భజన చేస్తూ, స్వయంగా తానే తబలా వాయిస్తూ ప్రజల కష్టాలు పట్టించుకునేలా, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించేలా ఈ ప్రభుత్వానికి మేలుకొలుపాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకుంటూ బిజెర్ చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ చౌరస్తా వరకు కాలినడకన వెళ్లి నిరసన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించే తెలివి ఈ ప్రభుత్వానికి ఐవ్వాలని ఆ గణనాథుడిని సవినయంగా వేడుకున్నా రు.రాష్ట్రాన్ని బాగు చేసిన కెసిఆర్ మీద కుట్రలు మాని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచిం చాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా సాగిన వైఎస్ఆర్ పాలన



**తెలుగు -వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో రైతుల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని, అంతేకాక ఎన్నో పేద ప్రజల కోసం సంక్షేమ,అభివృద్ధి పథకాలు చేపట్టిన మహా నేత అని రైతు విభాగం జిల్లా కన్వీనర్ కోనాల వెంకట సాయి రామారెడ్డి అన్నారు. మంగళవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా అనపర్తి మండలం పీరా రామచంద్రపురం లో వైయస్సార్ విగ్రహానికి డెల్టా ప్రాంత రైతులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వాణిజ్య విభాగ కన్వీనర్ పడాల శ్రీనివాసరెడ్డి (జగన్), మండల ఎస్సీ సెల్ కన్వీనర్ పులపకూరు గంగరాజు, గ్రామ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణ రెడ్డి,చిర్ల బసివిరెడ్డి,తాడి సీతారామారెడ్డి, తాడి సుధాకర్ రెడ్డి, నల్లమిల్లి చిన్న వెంకటరెడ్డి, దయమంత గారి వెంకన్న, కొవ్వూరి వీర్రాఘవరెడ్డి, కర్రి భాస్కర్ రెడ్డి, చిర్ల సత్యన్నారాయణ రెడ్డి, ఇంకా పలువురు వైసిపీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజమండ్రి జైల్లో ఎంపీ మిథున్ రెడ్డితో మాజీ మంత్రి పేర్ని నాని ములాఖత్

**అక్రమ కేసులో ఇరికించి అరెస్ట్ చేశారని ప్రభుత్వంపై నాని విమర్శ**

**పెద్దిరెడ్డి కుటుంబాన్ని మానసికంగా దెబ్బతీసే కుట్ర అని ఆరోపణ**

లిక్కర్ స్కామ్ కేసులో రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్లో ఉన్న రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని ఆ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి పేర్ని నాని కలిశారు. ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసి 40 రోజులు గడుస్తున్నా, ఇంతవరకు ఒక్కరోజు కూడా ఎందుకు కస్టడీకి తీసుకోలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేవలం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మానసికంగా కుంగదీయాలనే దురుద్దేశంతోనే మిథున్ రెడ్డిపై అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టారని పేర్ని నాని ఆరోపించారు. ఏపీ లిక్కర్ స్కామ్లో సహ నిందితులు చెప్పిన మాటల ఆధారంగా ఒక ఎంపీని అరెస్ట్ చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా, జైల్లో ఉన్నంత మాత్రాన మిథున్ రెడ్డి ధైర్యం కోల్పోరని స్పష్టం చేశారు. త్వరలోనే ఆయన బయటకు వస్తారని, ఆ తర్వాత కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా చుక్కలు చూపిస్తారని పేర్ని నాని హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న పాపాలపై మిథున్ రెడ్డి ఎదురుదాడి చేస్తారని ఆయన వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితులు దాఖలు చేసిన పలు పిటిషన్లపై ఏసీబీ కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. మిథున్ రెడ్డి పిటిషన్తో పాటు, జైల్లో ఆయనకు కల్పిస్తున్న సౌకర్యాలపై జైళ్ల శాఖ వేసిన రివ్యూ పిటిషన్పైనా రేపు విచారణ జరిపి ఆదేశాలు ఇస్తామని న్యాయస్థానం తెలిపింది. ఇదే కేసులో ఇతర నిందితులైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్రెడ్డి, గోవిందప్పల డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ల విచారణ కూడా రేపు వాయిదా పడింది.




# ప్రతీ విద్యార్థి యుడైస్‌లో ఉండాలి: ఎంఇఓ ప్రసాదరావు



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** పాఠశాలలో చదివే ప్రతీ విద్యార్థి యుడైస్ లో ఉండే విధంగా చూడాలని మండల విద్యాధికారి పి ప్రసాదరావు అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాజరు పట్టికలో ఉన్న ప్రతీ విద్యార్థి యుడైస్లో ఉండాలని విద్యార్థి వివరాలను మార్పు చేయాల్సి వస్తే ఎస్ఒ 2 ఫారం నింపి యంఐయస్ కోఆర్డినేటర్ కు ఇస్తే జిల్లావారికి పంపి మార్పులు చేయిస్తారని అన్నారు. విద్యార్థి తరగతులు మార్పు చేసే అవకాశం లేదని విద్యార్ధిని ఒక తరగతి నుండి వేరే తరగతికి మార్పు చేయరాదని యుడైస్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్, సిఆర్పి ప్రభాకరాచార్యులు, యంఐయస్ కో ఆర్డినేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఫోర్‌తో పేదరిక నిర్మూలన: ఎమ్మెల్యే నల్లమిల్లి






**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి ఫోర్ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని దీని ముఖ్య ఉద్దేశం పారిశ్రామికవేత్తలు లేదా ఉన్నత స్థాయిలో ఉన్న ప్రముఖులు వారు ఆయా ప్రాంతాల్లోని గ్రామాల్లో బాగా వెనుక బడిన వారిని గుర్తించి అభ్యున్నతికి, అభివృద్ధికి సహకారం అందించాలని అప్పుడే పేదరిక నిర్మూలన జరుగుతుందని ఆయన చెప్పడం జరిగిందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి,పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే పి ఫోర్ సర్వే యొక్క లక్ష్యమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రంగంపేట మండలం వడిశలేరు లో బి ఫోర్ స్ఫూర్తితో గన్ని కుటుంబం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మైనర్ ఇరిగేషన్ శాఖ వారి పోతుల వెంకటరాయుడు చెరువుకు సంబంధించి విచ్చేసిన అభివృద్ధి పనులను ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిఎస్ఎల్ సంస్థల చైర్మన్ గన్ని కృష్ణ ఇంకా పలువురు ఎన్డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేక్ కట్ చేసి పండ్లు,రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**తెలుగు–వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేసి, వృద్ధులు, మహిళలు, పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు, రెయిన్ కోట్స్ అందజేశారు. మంగళ వారం పెదపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, రొట్టెలు అందజేశారు. పెదపూడి మండలం గొల్లల మామిడాడ, కరకుదు రు, రామేశ్వరం,బిక్కవోలు రంగంపేట మండలాల్లో అనేక చోట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో గోదావరి జిల్లాల జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు, ఇంకా పని వరకు కూటమి నేతలు, జన సైనికులు పాల్గొన్నారు.





తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
బుధవారం,
03 సెప్టెంబర్ 2025



# రోడ్డుమీద బైఠాయించి నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ డైవర్షన్ డ్రామాలు హామీలు అమలు చేయడం చేతగాక బురద జల్లే విధానాలు

**వికారాబాద్ సెప్టెంబర్ 02 తెలుగు వెలుగు ప్రతినిధి బంట్వారం:** అబద్ధాలకు కేర్‌ఆఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి.సిబిఐ,అంటే కాంగ్రెస్ బీజేపీ.. రెండు పార్టీలు కలిసి కాళేశ్వరం పై కుట్రలు చేస్తున్నాయి.కాళేశ్వరం ప్రాజెక్టు పైన మాజీ సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మంగళవారం రోజు బంట్వారం మండల కేంద్రంలోని బస్ స్టాప్ ఆవరణలో ,నల్ల బ్యాచ్లు ధరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు, ఈ సందర్భంగా, మాజీ మర్పల్లి వ్యవసాయ మార్కెట్ మరియు మండల అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి పచ్చి దొంగ, నువ్వేమి ఇస్తావ్ అంటూ, బిఆర్ఎస్ కండువా వేసుకున్న ప్రతి ఒక్క నాయకుడు ,నిన్ను తరిమి తరిమి కొడతాడని,అని ఆయన హెచ్చరించారు, కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పులు, నిందలు మోపితే ఖబర్దార్ రేవంత్ రెడ్డి, ఆయన హెచ్చరించారు. సిబిఐ ముందుగా రేవంత్ రెడ్డి పై ఎంక్వైరీ చేపించాలే తర్వాత, మిగతా విషయాలు మాట్లాడదాం దమ్ముంటే కాస్కో, రెండు లక్షల కోట్లు నువ్వు ఏం చేశావు అంటూ ప్రశ్నించాడు, నువ్వు నీ మంత్రులు, కలిసికట్టుగా తినేశారని, జోగులంబ నుంచి. మునుగు దాంక . మంజీరా నీళ్లు ఇచ్చింది కేసీఆర్, మీ ముగ్గుల ఎమ్మెల్యే ఒక మంత్రులకు తెలవదా, సిగ్గు



లేదా కోమటిరెడ్డి కి, వెంకట్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకు, ఉత్తంకుమార్కు , కెసిఆర్ లేకుంటే అక్కడ ప్రజలు ఏమైపోతుంది, నువ్వు సీఎం చాతనైతే చెయ్ , లేదంటే దమ్ముంటే నీ రాజీనామా చేసేయ్, తెలంగాణకు ప్రతి ఒక్క రైతుకు, సరిపోయిన యూరియా పంపిణీ చేయి, దమ్ముంటే హరీష్ రావుకు అసెంబ్లీలో, మాట్లాడే అవకాశం ఇయ్యండి. అతను గంటలోపు, మీ చరిత్ర చెప్పి, అని ఆయన అన్నారు, అనంతరం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మాట్లాడుతూ. ప్రభుత్వం నీ చేతిలో ఉంది నువ్వు ఒక తెలంగాణ సీఎం, కావున తెలంగాణ, ఉన్నంత ప్రజలకు, రైతులకు, యూరియా లేక, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రతి ఒక్కరు రైతులకు సరిపోయిన యూరియా ఇవ్వాలంటూ, డిమాండ్ చేస్తున్నాం,ఈ సందర్భంగా బిఆర్ఎస్ రైతుబంధు మండల అధ్యక్షుడు కాజా పాషా సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకంగా హెచ్చరించుకుంటా,గతంలో ప్రతి ఒక్క రైతుకు అండగా ఉంటావని, హామీ ఇచ్చి ,కెసిఆర్ ను కుట్రగా చేయాలని, తెలంగాణ మొత్తం మీద కత్తి ఎలానో,అధికారం మొత్తం ఉంది, కావున తప్పు చేస్తే ఎవరైనా .శిక్ష పడాలి అని, దమ్ము నీ దగ్గర ఉంది, చట్టం ఎవరబ్బా చుట్టం కాదు, నీ చేతిలో కత్తి ఉంది,ఆ కత్తితో నీకు యుద్ధం, రావట్లేదు, నీ చేతికి తప్పుడు దొరకలేదు , అందుకే నువ్వు సిబిఐ కి, అప్పు చెప్తున్నావ్, సిబిఐ కే కాదు, దేనికైనా సిద్ధం, కెసిఆర్ అంటూ, వాళ్లు అన్నారు, నిరసన కార్యక్రమానికి, స్థానిక పోలీసులు వచ్చి కార్యకర్తలను పోలీస్ స్టేషన్ కు తరలించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, వార్డ్ మెంబర్ శాంతికుమార్, వార్డ్ మెంబర్ అశోక్ కుమార్, బల్వాన్, యూత్ నాయకుడు నరేష్, ప్రకాష్, వెంకట్ రామ్ రెడ్డి, అనిల్, అనంత, యూత్ నాయకుడు కదిరి భాష , సీనియర్ నాయకుడు చెన్నారెడ్డి , మాజీ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింలు ,పార్టీ సీనియర్ మోస్ట్ నాయకుడు సుదర్శన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రూ.500 కోట్లతో సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ: పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్.

**సుందరీకరణ పనులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన హెచ్ఎండిఏ అధికారులు.**

**ఏడాదిలోపు పనులు పూర్తిచేయాలని నిర్ణయం.**

**మహబూబ్ సాగర్ సుందరీకరణ పనులకు త్వరలో ముఖ్యమంత్రితో శంకుస్థాపన: నిర్మల జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్.**

**సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు సుందరి కరణ పనులను 500 కోట్లతో చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**











**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 2 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి కలెక్టర్ ఛాంబర్ లో టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, లతో కలిసి మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ పనులపై హెచ్ఎండిఏ, మున్సిపల్ నీటిపారుదల శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మహబూబ్ సాగర్ చెరువులో చేపట్టబోయే సుందరీకరణ పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ హెచ్ఎండిఏ అధికారులు ప్రదర్శించారు.రూ.500 కోట్లతో మెహబూబ్ సాగర్ చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టును రూపకల్పన చేసినట్లు కలెక్టర్కు హెచ్ఎండి అధికారులు వివరించారు. సుందరీకరణలో భాగంగా మహబూబ్ సాగర్ చెరువు మధ్యలో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ నేరుగా మహబూబ్ సాగర్ చెరువులోకి కలవకుండా రానున్న 25 సంవత్సరాలకు సరిపోయేలా 23.5 %ఎశ్రీంన% ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేసేలా డిజైన్ సిద్ధం చేసినట్లు కలెక్టర్కు హెచ్ఎండి అధికారులు వివరించారు. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగాకలెక్టర్అధికారులకు సూచించారు .మహబూబ్ సాగర్ చెరువు నీటి నాణ్యతను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు . మహబూబ్ సాగర్ చెరువును టూరిజం, రిక్రియేషన్ సెంటర్ గా తీర్చిదిద్దాలన్నారు. హైవే నుండి ఐబిటి పక్కనుండి మహబూబ్ సాగర్ చెరువు వరకు 100 ఫీట్ల లింక్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్కు నిర్మలా జగ్గారెడ్డి వివరించారు. ప్రాజెక్టు రెండో దశలో 265 కోట్లతో డిసిల్టింగ్ చేసేలా ప్రణాళిక ఉందని హెచ్ఎండి అధికారులు తెలిపారు. చెరువు మధ్యలో ఉన్న సోమేశ్వరాలయం ను అభివృద్ధి చేయనున్నట్లు మెహబూబ్ సాగర్ కట్ట వెడల్పు సైక్లింగ్ ట్రాక్ రెండు లైన్ల బిటి రోడ్డు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. చెరువు మధ్యలో రూ.20 కోట్లతో భారీ శివుడి విగ్రహం ఏర్పాటు కట్ట నుండి విగ్రహం వరకు కేబుల్ బ్రిడ్జి ఏర్పాటు చేయనున్నట్లు చెరువు మధ్యలో వాచ్ టవర్ ను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మహబూబ్ సాగర్ చెరువు సమీపంలో ఉన్న సంగమేశ్వర ఆలయం ను రూ.9 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. సుందరీకరణలో భాగంగా రెండో దశ పనులలో చెరువులో ఐలాండ్ లు, వాటర్ థీమ్ పార్క్, బోటింగ్ డెక్ ల ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. రూ.9 కోట్ల తో బతుకమ్మ ఘాట్, చిల్డ్రన్ ప్లే ఏరియా ఏర్పాటుకు ప్రాజెక్టులు రూపకల్పన చేసినట్టు అధికారులు వివరించారు. వికలాంగులు వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ముఖ్యమంత్రితో మహబూబ్ సాగర్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన: నిర్మల జగ్గారెడ్డి, టీ జి ఐ సి చైర్మన్.రూ.500 కోట్లతో చేపట్టబోయే మహబూబ్ సాగర్ చెరువు సుందరీకరణ పనులకు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంకుస్థాపన కార్యక్రమంనిర్వహించనున్నట్లు టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితెలిపారు.ఈ సందర్భంగాటిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిమాట్లాడుతూ మహబూబ్ సాగర్ చెరువు అభివృద్ధి కోసం లాండ్ ఆక్విజేషన్ కోసం రైతుల నుండి భూమిని తీసుకునే సమయంలో ప్రైవేట్ మార్కెట్ రేట్ ను పరిగణలోకి తీసుకొని ప్రతి పనులు సిద్ధం చేయాలని సంగారెడ్డి ఆర్డీవోకు సూచించారు. సమీక్ష అనంతరం కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి సాగర్ చెరువును టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లు మహబూబ్ సాగర్ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా కట్టపై తిరుగుతూ కలెక్టర్ కు గతంలో తాను చేసిన అభివృద్ధి పనులను జగ్గారెడ్డి వివరించారు గతంలో నిధులు లేకుంటే తన సొంత నిధులు50లక్షలరూపాయలతో మున్సిపల్ డ్రైనేజీ వాటర్ కలవకుండా సోమేశ్వర ఆలయం చేరుకునేలా రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్కు జగ్గారెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధితశాఖలఅధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**







**మహబూబాబాద్ సెప్టెంబర్ 2 తెలుగు వెలుగు ప్రతినిధి:** కేంద్రంలో మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు నరేందర్ రెడ్డి లు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదరరాజనర్సింహ మాట్లాడుతూ.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు (16) ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని అన్నారు,రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేకచర్యలుతీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కేక్ కట్ చేసిన యువనేత మనోజ్ రెడ్డి



**తెలుగు – వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**నియోజకవర్గ కేంద్రం "అనపర్తి"దేవి చౌక్ సెంటర్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తేతలి రామిరెడ్డి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు, అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం, అనపర్తి ఏరియా ఆసుపత్రిలో రోగులు, గర్భిణీ స్త్రీలకు రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచముఖ హనుమాన్ మందిర్ వినాయకుని అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి



**సదాశివపేట సెప్టెంబర్ 2 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేటపంచముఖ హనుమాన్ మందిర్ వినాయకుని అన్నదాన కార్యక్రమంలోవినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని ఆరవ రోజు... సదాశివపేట సిద్దాపురం సంగారెడ్డి లోని పంచముఖ హనుమాన్ మందిర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దాపురం పాతదొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సదాశివపేట సిద్దాపురం కి చెందిన కాంగ్రెస్ నాయకుడు పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. ప్రశాంత వాతావరణంలో.. భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోబుస శేఖర్ గణేష్ నాగరాజుమున్నూరి లక్ష్మయ్య సామి మున్నూరి మచ్చందర్ గోపిబోయిని నిఖిల్ మంగలి సుభాష్ తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి నియోజక వర్గం ఫతేనగర్ లో జనసేన నాయకుడు భోగాది వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరీ శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారా%శీ% రాజలింగం, తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్‌పర్సన్ మండపాక కావ్య, జనసేన పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జన సైనికుల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.కూకట్ పల్లి నియోజకవర్గంలోని జనసేన నాయకులు వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, బండ్రెడ్డి గోపి, ఎస్కే నాగూర్,వీరు,రాము, గణేష్, స్వామి, కిషోర్ నాగరాజు, సునీల్, నరేష్ మరియు వీర మహిళ స్వప్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోకారం గ్రామంలో మహానేత స్వర్గీయ వైఎస్సార్ వర్ధంతి

**యాదాద్రి భువనగిరి సెప్టెంబరు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వివేకానంద నగర్‌లోని పలు ప్రాంతాలలో గణనాధుని పూజలందుకున్న కార్పొరేటర్ రోజా దేవి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల కమల ప్రసన్న నగర్ లో, ఆ మహా గణనాథుని పూజల అనంతరం, అన్న ప్రసాద కార్యక్ర మంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, ఎక్స్ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు.

## ఆల్విన్ కాలనీ డివిజన్లో వివిధ మండపాల వద్ద పూజలు చేసిన ఎర్రబెల్లి సతీష్ రావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గణ నాథుడి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్లో హిందూ రాష్ట్రీయ సేవా యువక్ వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లో సరిత మిత్ర బృందం వారి ఆధ్వర్యంలో, శివమ్మ కాలనీ లో ధన్రాజ్ ఆధ్వర్యంలో, విజయ నగర్ కాలనీలో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, ఇతర కాలనీల్లోని పలు గణేష్ మండపాలను బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించి విఘ్నేశ్వర స్వామికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన స్థానిక నాయకులు కేబుల్ సాయి, మాధవరెడ్డి, సాయి గౌడ్, సురేష్, రాజు, స్వామి, కార్యకర్తలు, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్లోని పలు ప్రాంతాలలో ప్రత్యేక పూజలు చేసిన గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లిలోని వివేకానంద నగర్ డివిజన్ కమల ప్రసన్న నగర్ లో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు వివిధ మండపాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహా గణనాథుని పూజల అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు లతో కలిసి గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొదటగా పూజించే గణపతిని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ఆయన కృపకు పాత్రులు కావాలని గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు సూచించారు.



# హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయం

**నియోజకవర్గ నాయకులపై తప్పుడు కేసులు పెట్టిన ఉసురు తగిలింది**

**కేసులకు బయపడి కోర్టులను ఆశ్రయిస్తున్న హరీష్ రావు**

**డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**



**తెలంగాణ తెలుగు వెలుగు సిద్దిపేట ప్రతినిధి:** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమని, సిద్దిపేట నియోజకవర్గ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి వారిని ముప్పు తిప్పలు పెట్టిన ఉసురు హరీష్ రావుకు తగిలిందని, కేసులకు భయపడి హరీష్ రావు కోర్టులను ఆశ్రయిస్తున్నారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై జస్టిస్ పిసి గోష్ నివేదికను ప్రభుత్వం సిబిఐకి ఇచ్చిందని త్వరలో హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమని నాగరాజ్ యాదవ్ పేర్కొన్నారు. హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకొని తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఏఒక్క ప్రతిపక్ష నాయకున్ని ఎదుగకుండా అక్రమ కేసులు పెట్టి అణగదొక్కుడని, బిఆర్ఎస్ లో ఆయనకు ఎదురులేకుండా నియోజకవర్గంలో సెకండ్ స్థాయి లీడర్ లేకుండా, ఎవరిని ఎదుగకుండా అనుగదొక్కారని మండిపడ్డారు. ప్రతిపక్షం లేకుండా అక్రమ కేసులు పెట్టినందుకు హరీష్ రావుకు వారి ఉసురు తగిలిందని అన్నారు. అతిత్వరలోనే హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణకు ప్రభుత్వం ఆదేశిస్తే హరీష్ రావు హైకోర్టుకు వెళ్లడం సిగ్గుచేటు అన్నారు. కోర్టు స్టే ఇవ్వకపోవడం పట్ల నాగరాజు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. హరీష్ రావు కేసులకు బయపడి తప్పించుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావుకు చిత్తశుద్ధి ఉంటే తప్పుచేయకుంటే కోర్టుకు ఎందుకెళ్లుతున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఈ అవినీతిపై సిబిఐకి విచారణకు ఆదేశిస్తే బిఆర్ఎస్ నాయకులూ ధర్నా చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాజెక్టు పేరుతో హరీష్ రావు దోచుకున్న ప్రతి రూపాయిని ప్రజలకు చెందేవిధంగా చెర్యలు తీసుకుంటుందన్నారు. అంతే కాకుండా ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించుటలో గోస పుచ్చుకున్నారని, రైతుల కన్నీటి గోస తగిలి కేసీఆర్, హరీష్ రావు జైలుకు పోతారన్నారు. కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టు డిజైన్ మార్చి కూలిపోయే ప్రాజెక్టులు నిర్మించారని దుయ్యబట్టారు. ఈ అవినీతిలో భాగమైన ప్రతి ఒక్కరిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం నుండి లబ్ది పొందేవిదంగా పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటారని ధీమావ్యక్తం చేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల అధ్యక్షుడు బత్తిని గణేష్ గౌడ్, ఫాక్స్ డైరెక్టర్ మహేందర్ రెడ్డి, నాయకులు మందపల్లి సంపత్, పిల్లి బాబు, కోడెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్‌లో హాస్టల్ గదుల విద్యుత్తు మీటర్లను తీసేసిన ఓనర్...




**కరెంటు లేక ఇబ్బందులు పాలైన పీజీ హాస్టల్ విద్యార్థులు, ఉద్యోగులు...**

**న్యాయం చేయాలంటూ హాస్టల్ ఎదురుగా ఆందోళన...**

**ఓనర్‌తో పాటు విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్...**




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్లో గల ఓ పీజీ హాస్టల్ లో 40 మంది విద్యార్థులు ఉద్యోగులు ఉండగానే హాస్టల్ యజమాని విద్యుత్ మీటర్లను తొలగించి హాస్టల్ ఉంటున్న వారిని ఇబ్బందులకు గురిచేశాడు. హాస్టల్ యజమాని హాస్టల్ వార్డెన్ కు మధ్య జరిగిన వివాదంలో పీజీ హాస్టల్లో ఉంటున్న 40 మంది యువకులు విద్యుత్ లేక నీళ్లు లేక భోజనం లేక రోడ్డుపైన పడ్డారు. దీంతో మంగళవారం హాస్టల్ ముందు యువకులు ఆందోళనకు దిగారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్లోని ప్లాట్ నెంబర్ 15-21-6 లో ఓనర్ రమేష్ చంద్ర మహేష్ స్థానిక మహిళ హరీషకు హరి శ్రీ మెన్స్ పీజీ హాస్టల్ లీజ్ పద్ధతిలో ఇచ్చాడు. ప్లీజ్ సమయంలో హరీష దగ్గర దాదాపు 40 లక్షల రూపాయలు తీసుకున్న ఓనర్ తిరిగి చెల్లించే క్రమంలో ఇద్దరు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఓనర్ కుమారుడైన శశాంక్ మహేష్ కర్కర్ తన పలుకుబడిని ఉపయోగించి విద్యుత్ శాఖ అధికారుల సహాయంతో సోమవారం పీజీ హాస్టల్ గదులకు సంబంధించిన 13 మీటర్లను తొలగించాడు. దీంతో హాస్టల్ లో ఉంటున్న 40 మంది వరకు విద్యార్థులు ఉద్యోగులు రాత్రి నుండి కరెంటు లేక నీళ్లు లేక తినడానికి తిండి లేక పలు రకర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో మంగళవారం ఉదయం స్థానిక హాస్టల్ ముందు ఆందోళనకు దిగారు. గత రెండు రోజులుగా విద్యుత్ లేక తిండి లేక నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డామని తమకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. ఈ విషయమై హాస్టల్ ప్లీజ్ తీసుకున్న నిర్వాహకురాలు హరీష్ మాట్లాడుతూ స్థానికంగా జరుగుతున్న వివాదం కోర్టు పరిధిలో ఉందని అయినప్పటికీ విద్యుత్ శాఖ వారు మీటర్లను తొలగించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయమై తాను పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నిమజ్జనం సందర్భంగా సోమవారం వరకు తమకు టైం కావాలని చెప్పినప్పటికీ ఓనరు విద్యుత్ శాఖ అధికారులు వినకుండా స్థానిక ఏఇ దౌర్జన్యంగా మీటర్లను తొలగించారని ఆమె ఆరోపించారు.

## బిజెపి యువనేత శక్తి కేంద్ర ఇన్చార్జి దుర్గాప్రసాదరావు జన్మదిన వేడుకలు...

**దుర్గాప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి బిజెపి యువ నాయకుడు శక్తి కేంద్ర ఇంచార్జ్ దుర్గా ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. దుర్గ ప్రసాద్ రావు పుట్టినరోజు సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం రాజేశ్వరరావు దుర్గా ప్రసాద్ ని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ లోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా విఘ్నేశ్వరుని పూజలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి వినాయకుడి దగ్గర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కుల పెద్ద భాస్కర రావు విచ్చేసి వినాయక మహారాజుకు పూలమాలవేసి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బస్తివాసులు రామారావు, జి ప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, గణేష్ యూత్ కమిటీ సభ్యులు అశ్విత్, నందు, రిత్విక్, అనిల్, భార్గవ్, సాయి, తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో అధ్యక్షులు పురేందర్ రెడ్డి గణేష్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొని పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు గణేష్ స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి పూజారి కిరణ్ శర్మ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు కమిటీ సభ్యులకు యూత్ కమిటీ సభ్యులకు మహిళలకు ప్రత్యేక అభినందనలు అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి తెలియజేశారు.



## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 02:** సకల జనుల హితదర్శి, సంక్షేమ పథకాల శిల్పి, అభివృద్ధి మార్గదర్శి, మరపురాని మహానేతదివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరిం చుకొని, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, ఎగ్గిడి యాదగిరి, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బిసి సెల్ మండల అధ్యక్షుడు కట్టేకోల హనుమంతు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎలగందుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎద్దు వెంకన్న, గుండెగాని ఐలయ్య, నాగం లక్ష్మారెడ్డి, లోడి రాములు, రంగ స్వామి, కోరే మల్లేష్, బొంత అంజయ్య, కానుకుంట్ల యాదగిరి, ఉగ్గె నరేష్, వెలమకన్నె స్వామి, తవిటి వెంకన్న, పరకాల భాస్కర్, బుడిద శేఖర్, రంగ పరుషరాములు, పాల్గొన్నారు.

# ప్రజలకు ఓట్లు వేసే అవకాశం కూడా ఇవ్వలేదు

- పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యం
- ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిపే ధైర్యం టిడిపికి లేదు
- రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరు
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**పులివెందుల సెప్టెంబర్ 02:-** ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిపే ధైర్యం టిడిపికి లేదని, జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజలు ఓటు వేసే అవకాశం కూడా కల్పించలేకపోయారని, పోలీసులు అడ్డుపెట్టుకొని దౌర్జన్యాలు చేశారని, రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందుల రెండో రోజు పర్యటన లో భాగంగా అంబకపల్లికి వెళ్తూ నల్లపరెడ్డిపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ బాబుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు.రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్న పట్టించుకోలేదన్నారు.సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. గతంలో నంద్యాల ఉప ఎన్నికల్లో ఇలానే దౌర్జన్యాలు చేసి గెలవడం జరిగింది అన్నారు. ఒకటిన్నర సంవత్సరంలోనే పాదయాత్ర చేసి 30 వేల పైసలకు మెజార్టీతో గెలుపు గెలుపొందం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని బంగాళాఖాతంలో కలిపేస్తామన్నారు

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 02:-** ప్రొద్దుటూరులో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 16 వ వర్ధంతి సందర్భంగా ప్రొద్దుటూరు మైదుకూరు రోడ్డులో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రొద్దుటూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాజీ ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాజారాం రెడ్డి ప్రొద్దుటూరు పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మహిళా నాయకురాల్లు. నాయకులు. వైఎస్ఆర్సిపి పార్టీ వివిధ పదవులు పొందిన వారు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## తొండూరు బీసీ గురుకుల పాఠశాల భవనాన్ని విద్యార్థులకు అందించండి

### సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు



**తొండూరు సెప్టెంబర్ 02:-** మహాత్మా జ్యోతి భాపూలే బీసీ గురుకుల పాఠశాల ( గర్ల్స్ ) ప్రస్తుత బాడుగ పాఠశాల భవనంవ్యవసాయ పొలాల్లో అనేక భద్రతా సమస్యలు కలిగించే ప్రాంతం ఉన్నందున పిల్లల భద్రత విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని కడప జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలిసి నీ వినతిపత్రం అందజేసిన సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రస్తుతం పాఠశాల భవనం వ్యవసాయ భూమిలో ఉన్నందున, పాములు మరియు ఇతర విష పురుగులు కూడా ఎక్కువగా పిల్లలని ఇబ్బంది పెడుతున్నాయని. ఈ పరిస్థితి పిల్లల ఆరోగ్యానికి మరియు భద్రతకు మరింత ప్రమాదకరంగా మారిందని.ఈ పాఠశాలలో ఇప్పటికే 300 మంది విద్యార్థినీలు ఇక్కడ విద్య ను అభ్యసిస్తున్నారు .రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు 2018 లో పాఠశాలను మంజూరు చేయడం జరిగినది .ఈ పాఠశాలను 2019 నుంచి బాడుగ భవనం వేంపల్లి లో నడుపుతున్నారు కానీ ఈ సంవత్సరం వేంపల్లి నుంచి కొన్ని కారణాల వాళ్ళ బాడుగ భవనం పులివెందుల కు మార్చడం జరిగినది .ఇక్కడ తరగతి గతి మరియు డార్మిటరీ ఒకే చోట ఉండడం వాళ్ళ, పిల్లలు పడుకోవడం కోసం చాల ఇబ్బందులు పడుతూ నేల పై పడుకుంటున్నారు.ఈ పాఠశాల కోసం, నూతన భవనం మల్లెల,తొండూరు మండల ప్రాంతంలో నిర్మాణం అసంపూర్తిగా నిలపబడి ఉంది. పాఠశాల నిర్మాణం ఇప్పటికే 90 శాతం పూర్తి అయినా కూడా నిరుపయోగంగా గత మూడు సంవత్సరాలుగా అలాగే ఉన్నదీ అసంపూర్తిగా ఉన్న నిర్మాణం పూర్తి చేసి భవనాన్ని ఇప్పించి. పిల్లలకు సురక్షితమైన నాణ్యమైన విద్య అందించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈశ్వరయ్య విద్యార్థుల తల్లిదండ్రులు మస్తాన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పారిశుద్ధ కార్మికులకు సన్మానం




**గాలివీడు సెప్టెంబర్ 02 :-** ఘనంగా జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలుజనసేన గాలివీడు మండల అధ్యక్షులు షేక్ బాబ్జి గేట్ వారి ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా గాలివీడులోని బస్టాండ్ కూరగాయల మార్కెట్ నందు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, వారికి బట్టల పంపిణీ చేశారు. దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు అలాగే కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ గాలివీడు గ్రామం మాజీ సర్పంచ్ మహమ్మద్ రియాజ్ అలాగే గోరాన్ చెరువు గ్రామం మాజీ సర్పంచ్ బసవరాజు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పాఠశాల క్లస్టర్ వ్యవస్థను బలోపేతం చేయాలి

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో నోబుల్ టీచర్ అసోసియేషన్

### రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు



**రాయచోటి సెప్టెంబర్ 02:-** రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలంటే క్లస్టర్ పాఠశాల విధానాన్ని మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. వైయస్సార్ కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో నోబుల్ టీచర్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు ఎ బి రామకృష్ణంరాజు మరియు సంఘ నాయకులతో కలసి పలు ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగిందని ఈ సందర్భంగా క్లస్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు డిడిఓ అధికారాలు ఇవ్వడం, అదేవిధంగా వారికి క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలలపై అకడమిక్ మరియు పరిపాలన బాధ్యతలు ఇచ్చినప్పుడే పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను మెగా డీఎస్సీ ద్వారా అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా భర్తీ చేస్తున్నందుకు, తద్వారా రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నందుకు నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ పక్షాన మీకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తూ, రాష్ట్రంలో చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారమునకై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. వీటిలో ముఖ్యంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయడం, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, ఓపిఎస్ విధానాన్ని అమలు పరచడం, ఏకీకృత సర్వీస్ ద్వారా ఉపాధ్యాయ పదోన్నతులు అన్ని స్థాయిల్లో చేపట్టాలని , ఇటీవల బదిలీ అయిన అందరూ ఉపాధ్యాయులను రిలీవర్ తో సంబంధం లేకుండా రిలీవ్ చేయాలని, ఉపాధ్యాయుల సరెండర్ లీవు ఎన్కాష్మెంట్ బిల్లులు వెంటనే మంజూరయ్యేలా చూడాలని, వేతన సవరణ గడువు ముగిసినందున వెంటనే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి నివేదిక వచ్చే లోగా మధ్యంతర భృతిని ఇవ్వాలని, ఉద్యోగులకు బకాయిలు ఉన్న నాలుగు కరువు భత్యాలలో కనీసం రెండు అయిన వెంటనే విడుదల చేయాలని, ఎం టి ఎస్ ఉపాధ్యాయుల పదవి విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసి, ఆ పాఠశాలల్లో వార్డెన్లను నియమించాలని, మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఐదుగురు ఉపాధ్యాయులను కొనసాగించాలని, విద్యా సంవత్సరం మధ్యలో రిటైర్ అయిన వారి స్థానంలో విద్యా వాలంటీర్లను గాని అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను గాని నియమించాలని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రిటైర్డ్ అయిన వారి స్థానాలకు నెలవారి పదోన్నతులు కల్పించాలని, ప్లస్ టు బోధిస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు ప్లస్ టు కళాశాలలో ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేస్తున్నందున మధ్యాహ్నం భోజన పథకానికి ఆదరణ పెరిగిన దృష్ట్యా బియ్యం పరిమాణాన్ని పెంచాలని, పరీక్షలను బుక్ లెట్ విధానంలో నిర్వహించే పద్ధతిని పునః సమీక్షించాలని, ఉపాధ్యాయ శిక్షణలను ఆన్లైన్లో కానీ లేక సెలవుల్లో కానీ నిర్వహించాలని, పదోన్నతుల అనంతరం మిగిలిన ఖాళీలకు వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, తదితర సమస్యలపై విద్యాశాఖ మంత్రి కి వివరించడం జరిగిందని, దీనికి విద్యాశాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని, ప్రతి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందని, ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే విజయవాడలోని తన క్యాంపు కార్యాలయానికి నేరుగా వచ్చి కలవమని చెప్పడం జరిగిందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ టి ఏ కడప జిల్లా అధ్యక్షుడు ఏబీ. రామకృష్ణమరాజు, రాష్ట్ర నాయకులు అబ్దుల్ గఫూర్, నారాయణరెడ్డి ,ఆదిల్ భాష, జిల్లా నాయకులు బిసి సుబ్బరాయుడు, అఫ్జల్ భాష, పాల్గొనడం జరిగినది.

# సీఐటీయూ ఆలిండియా మహాసభలు జయప్రదం చేయండి.

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు



**రాయచోటి సెప్టెంబర్ 02:-** డిసెంబర్ లో వైజాగ్ నందు ఐదురోజుల పాటు జరగబోయే సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని రాయచోటి నియోజకవర్గం లోని ఆశా వర్కర్ల కు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆశా డే సందర్భంగా పలు పి హెచ్ సి లు సందర్శించి ఆశా లను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా లకు సీఐటీయూ పోరాట ఫలితంగా 62 సంవత్సరాల వయోపరిమితి ప్రసూతి సెలవులు 180 రోజులు గ్రాట్యుటి150000/- అమలు చేస్తున్నట్లు చెప్పారని కానీ ధరలకు తగ్గ వేతనాలతో పాటు, 6 సంవత్సరాలుగా జీతాలు పెంచకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్ని%శీ%చారు.నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వకుండా ఫలితాలు అడగడం సరైనది కాదన్నారు. బీజేపీ అమలుచేయాలని చూస్తున్న లేబర్ కోడ్స్ అమలు చేయడం ధ్యేయంగా స్కీమ్ వర్కర్లను,కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా బీజేపీ కార్మిక చట్టాలలో మార్పులు చేసింది, ఆ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాట సాధించిన, 29 చట్టాలను, నాలుగు లేబర్ కోడులుగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గత 15 సంవత్సరాలుగా షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు వేతనాలు సవరించలేదని, కార్మిక సంక్షేమ బోర్డుకు ఛైర్మన్, కమిటీ సభ్యులను నియమించలేదని, మరోప్రక్క పని గంటలు 8 గంటలను 10 గంటలకు పెంచటం, మహిళా కార్మికులతో పని చేయించుకునే విధంగా మార్పు చేయటం, ఓవర్ టైమ్‌ను పెంచటం వంటి మార్పులను కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని విమర్శించారు. దీనినిబట్టే ఇది కార్మిక వ్యతిరేక ప్రభుత్వం అనే అర్థం అవుతుందని విమర్శించారు. మహిళలపై లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, అలాంటిది రాత్రిపూట పనులు చేయిస్తే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో మరోసారి ప్రజనీకాన్ని నిలువు దోపిడీ చేయడానికి కార్మిక చట్టాలలో చేసిన మార్పులను తెస్తున్నదని వీటిని ప్రభుత్వాలు ఉపసంహరించుకునేంతవరకు, కార్మికవర్గం వీధిపోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, ఎల్%డ%టి. సుబ్రమణ్యన్‌లు కార్మికుల శ్రమను దోపిడీ చేసి లాభాలు గడిరచేందుకు మాట్లాడుతున్నారని, దానిని నిజం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెస్తున్న లేబర్ కోడ్స్‌కు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని అన్నారు. వెంటనే మార్పు చేసిన చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పిఎఫ్, ఈఎస్ఐ గ్రా డ్యూటీ, నిర్వీర్యం అవుతుందన్నారు.ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్మిక అనుకూల విధానాలు తెస్తామని చెప్పి ఇప్పుడు పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు అనుసరిస్తున్నారని, కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలేవి కూడా అధికారం లో లేవని హెచ్చరించారు. పాల్గొన్నారు

# ట్రిపుల్ ఐటీలో ఆటో మ్యాట్ యాప్‌ను ఆవిష్కరించిన డైరెక్టర్




**వేంపల్లె సెప్టెంబర్ 02 :-** ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ఆర్ – 21 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు రూపొందిన ఆటో బ్యాచ్ యాప్ ను ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా ప్రారభించారు. మంగళవారం మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఆటో బ్యాచ్ యాప్ ను అవిష్కరించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా విద్యార్థులు ప్రతిరోజు ఎదుర్కొనే ఆటో సమస్యలను పరిష్కరించడానికి ఈ యాప్ ప్రత్యేకంగా రూపకల్పన చేయబడిందని చెప్పారు. గతంలో విద్యార్థులు ఆటో కోసం ఎక్కువసేపు వేచి చూడడం జరిగేదని చెప్పారు. ఒకే ఆటోలో ఎక్కువ మంది విద్యార్థులను ఎక్కించడం వలన అసౌకర్యం కలిగేదని తెలిపారు. అందులో కూడ సమయపాలనలో స్పష్టత లేకపోవడంతో పాటు భద్రత, సౌకర్యం లోపించడం జరిగేదని చెప్పారు. ఆటో యాప్ ఈ సమస్యలకు సమగ్ర పరిష్కారం అందిస్తుందని చెప్పారు. ఈ ఆటో యాప్ ద్వారా షెడ్యూల్ ప్రకారం ఆటోలు అందుబాటులో రావడం జరుగుతుందని తెలిపారు. నిజమైన, పారదర్శకమైన ధరల విధానంతో పాటు విద్యార్థుల భద్రత కోసం కంప్లైంట్ ఆప్షన్ తప్పు ప్రవర్తన, అధిక చార్జీలు, మొదలగు సమస్యలకు అవకాశం ఉంటుందని చెప్పారు. యాప్ ను ఆటో డ్రైవర్స్ కు చెందిన మొబైల్స్ లో ఇన్ స్టాల్ చేసి వారికి అవగాహన కల్పించారు.విద్యార్థుల ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, పారదర్శకత, భద్రతను తీసుకురావడమే ఈ యాప్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అనంతరం ఆటో యాప్‌ను రూపొందించిన విద్యార్థులైన శివశంకర్, సాయినాథ్, రవితేజ, అంకిత్ కుమార్, సాయికుమార్, మణికుమార్ లకు అభినందించి సర్టిఫికెట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి పెనుగొండ రవికుమార్ , డీన్ అకాడమిక్ రమేష్ కైలాష్, సిఎస్ సి హెచ్ఓడి రత్నకుమారి, సెక్యూరిటీ ఆఫీసర్ శరవణ కుమార్, అసోసియేట్ డీన్స్ వీర రాఘువ రెడ్డి, అడ్మిన్ లింగమూర్తి, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## గురువారం శ్రీ వేణుతుల కాటంరాజు గంగ భవాని దేవస్థానం సర్వే

**మార్కాపురం సెప్టెంబర్ 02:-** శ్రీ వేణు తుల కాటంరాజు గంగ భవాని దేవస్థానం యొక్క సర్వే జరిపించమని ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలోనూ డిప్యూటీ డైరెక్టర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లోను సర్వే డివిజనల్ అధికారికి పెద్దారెడ్డి ఎమ్మార్వో ఇచ్చినటువంటి వినతి పత్రాలు ఆధారంగా గురువారం రోజున అనగా సెప్టెంబర్ నాలుగో తేదీన ఉదయం పదిగంటల నుంచి సర్వే నుంచి నిర్వహిస్తున్నామని అందుకు అందరూ హాజరు కావలసిందిగా పెద్దారవీడు ఎమ్మార్వో కార్యాలయం నుంచి కమిటీతో సహా మిగతా శాఖలన్నిటికీ కూడా సమాచారం అందింది కావున మార్కాపురం డివిజన్లో ఉన్నటువంటి కాటమరాజు దేవస్థానం కమిటీ యొక్క బాధ్యులందరూ కూడా ఈ సర్వేకు హాజరై అవసరమున్న సేవా కార్యక్రమం అందించవలసిందిగా మనవి చేయుచున్నాము ఇట్లు పిన్నికి లక్ష్మీప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు

# అంగన్వాడీలకు జీతాలు పెంచండి

● మంత్రికి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి వినతిపత్రం



**కడప టౌన్ సెప్టెంబర్ 02:-** అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న కార్యకర్తలకు ఆయాలకు జీతాలు పెంచాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి కోరారు. మంగళవారం సీకే దీన్నే మండలంలో పర్యటనకు వచ్చిన ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నామని, కనీస వేతనం అమలు చేయాలని కోరారు. అంగన్వాడీ సెంటర్లకు సన్న బియ్యం సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన వెంటనే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. యూనియన్ రూరల్ ప్రాజెక్టు అధ్యక్ష, ప్రధాన కారదర్శులు నాగలక్ష్మి,అరుణ, మండల నాయకులు శాంతమ్మ, ప్యారి జాన్ పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు టిడిపి కార్యాలయంలో జనసేన నాయకుడు జన్మదిన వేడుకలు



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 02:-** జనసేనపార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మంగళవారం నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం కార్యాలయం నందు బలిజ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కార్యక్రమంలో జనసేన నాయకులు సుంకర మురళి, బలిజ సంఘం నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్‌కు విడపనకల్లు వైసీపీ నాయకులు ఘన నివాళులు



**విడపనకల్ సెప్టెంబర్ 02:-** విడపనకల్ మండల కేంద్రంలోనే బస్టాండ్ ఆవరణలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్దకు మండల కేంద్రంతో పాటు,వివిధ గ్రామాల వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేరుకొని దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి,మహానేత,స్వర్గీయ,డాక్టర్ వైయస్సార్ కు 16వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైయస్సార్ ప్రజలకు అందించిన పలుసంక్షేమ పథకాల గురించి,ఆయన చేసిన సేవలు గురించి స్మరించుకున్నారు. జోహార్ వైయస్సార్,అమరహే వైయస్సార్ అని నినాదిస్తూ ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి,భరత్ రెడ్డి,మండల వైసీపీ ఉపాధ్యక్షుడు బోయ నాగేంద్ర,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న,భీమ్రావు,మస్తాన్,గిరిబాబు, జనార్ధన్ రెడ్డి,డిష్ వెంకటేష్, ఉమాశంకర,లతీఫ్, జగదీష్,హావలిగి రఘు,గోపాల్, శ్రీరాములు,లాయర్ శ్రీనివాసులు,మలాపురం రామాంజనేయులు, శేఖర్,ఓబులేష్ మడకశిర,ఉలిగన్న, లాలప్ప,మహేష్, ఆంజనేయులు,కరకముక్కల రామన్న తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగునా జగన్‌కు ఘన స్వాగతం

● నల్లపురెడ్డిపల్లిలో పూల వర్షంతో జగన్ పర్యటన







**పులివెందుల సెప్టెంబర్ 02:-** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు చక్రాపేట మండలం ఇడుపులపాయ ఎస్టేట్ నుంచి అంబకపల్లి లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జగన్ బయలుదేరడం జరిగింది దీంతో జగన్మోహన్ రెడ్డిని కలిసి ఎందుకు ప్రతి గ్రామం వద్ద వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘనస్వాగతనం లభించింది వేంపల్లి తాళ్లపల్లి వేముల పులివెందుల ఇ కొత్తపల్లి హరిజనవాడ మల్లికార్జునపురం ఎర్రబల్లి తదితర గ్రామ ప్రజలు జగన్ కలిసి ఎందుకు ఎంతో పెద్ద ఎత్తున వచ్చారు ఆయా ప్రాంతాలలో జగన్మోహన్ రెడ్డి తన వాహనాన్ని ఆపి అక్కడున్న వాని పలకరించుకుంటూ తన షెడ్యూల్ కార్యక్రమాన్ని కొనసాగించాడు ఇందులో భాగంగా నల్లపురెడ్డిపల్లి గ్రామంలో నల్లపురెడ్డిపల్లి మరియు కొత్తపల్లి పంచాయతీలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకడం జరిగింది నల్లపురెడ్డిపల్లి గ్రామం మొదట్లో ఉన్న శివాలయం వద్ద హారతి తీసి గ్రామములో పూల వర్షంలో డంపు వాయిద్యాల మధ్య జగన్ మోహన్ రెడ్డికి స్వాగతం పలకడం జరిగింది అదేవిధంగా నల్లపురెడ్డిపల్లి ప్రధాన సెంటర్లో కొద్దిసేపు ప్రజల ఉద్దేశించి జగన్ మాట్లాడడం జరిగింది అనంతరం నల్లగొండ వారి పల్లె మీదుగా అంబకపల్లి గంగమ్మ కుంట వద్దకు జగన్మోహన్ రెడ్డి చేరుకోవడం జరిగింది అక్కడ జలహారతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోపాటు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కూడా ఉన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు

● జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు హెచ్చరిక



**జమ్మలమడుగు సెప్టెంబర్ 02:-** రైతులకు అందాల్సిన ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే చర్యలు తప్పవని జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు హెచ్చరించారు. జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని ఎరువుల దుకాణాలలో జమ్మలమడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రైతుల పాస్ బుక్కులు చూసి ఎన్ని ఎకరాలకు ఎంత మేర అవసరం ఉంటుందో ఆ మేరకు మాత్రమే విక్రయించాలని డి.ఎస్పీ డీలర్లకు సూచించారు. విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్ ను సక్రమంగా నిర్వహించాలని డి.ఎస్పీ తెలిపారు.దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. లైసెన్స్, విక్రయ రికార్డులను తనిఖీ చేశారు. యూరియా, ఫాస్ఫేట్, నత్రజని తదితర ఎరువులను అధికధరలకు విక్రయిస్తే షాపులు సీజ్ చేయడంతో పాటు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జమ్మలమడుగు డి.ఎస్.పి హెచ్చరించారు. జమ్మలమడుగు అర్బన్ సి.ఐ పి.నరేష్ బాబు, సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

# ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే చెయ్యాలి



**పులివెందుల సెప్టెంబర్ 02:-** నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ : స్నేహ ప్రత్యూష ఆధ్వర్యంలో ఆశా దే కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ సందర్భంగా డాక్టర్: స్నేహ ప్రత్యూష మాట్లాడుతూ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి రోజు మీకు కేటాయించున గృహాలలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని,ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే వెంటనే రక్త పరీక్ష చెయ్యాలి అని అనారోగ్యంతో ఎవ్వరైనా బాధపడుతున్నట్లు అయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ మాత్రమే వెళ్లాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారని ప్రజలకు తెలియజేయాలని అలాగే మీ పరిధిలోని ప్రభుత్వ హాస్టల్ ను ప్రతి వారానికి ఒక సారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలి అని ఆరోగ్య కార్యకర్తలకు , ఆశా కార్యకర్తలకు తెలియజేశాము అని డాక్టర్:స్నేహ ప్రత్యూష అన్నారు. అలాగే సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువ కాబట్టి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని నీరు నిలిచి, దోమలు గ్రుడ్లు పెట్టె అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు నీటి తొట్లు,నీటి డ్రమ్ములు,బానలు నీరు నింపుకొనే ఇతర పాత్రల మీద మూతలు ఉంచాలి అని, పనికిరాని ప్లాస్టిక్ సామానులు తాగి పడేసిన కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని ప్రజలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత తెలియజేయాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో శేషగిరి నాయక్.ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 02:-** జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతుల,ఎమర్జెన్సీ వార్డులలో ఉన్నటువంటి పేషెంట్లకు బెడ్లు, పండ్లు జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళి పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్ అటెండరెంటే డాక్టర్ రూపానంద్, డాక్టర్ జీవి సుదర్శన్ రెడ్డి,కాపు సంఘం జిల్లా కార్యదర్శి అల్లం చంద్రశేఖర్, వీర మహిళ సంధ్య, జనసేన పార్టీ సభ్యులు దేవానంద్ బల్లాని కేశవ, భాస్కర్ రెడ్డి, రమణయ్య, రవిశంకర్ రెడ్డి, భాస్కర్, మహబూబ్ భాష, సంజీవ్, హరి, కృష్ణ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

# లండన్ రోడ్డు ప్రమాదంలో తెలుగు విద్యార్థులు మృతి

● ఐదుగురికి గాయాలు!





**హైదరాబాద్ సెప్టెంబర్ 02:-** లండన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి చెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి.. తిరిగి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. హైదరాబాద్ వాసులు నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య యాదవ్ (23), ఉప్పల్‌కు చెందిన రిషి తేజ (21) అక్కడిక్కడే చనిపోయారు. ఈ ప్రమాదంలో మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదానికి గురైన వారందరూ తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే.హైదరాబాద్‌లోని నాదర్ గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మ దంపతుల చిన్న కుమారుడు చైతన్య యాదవ్. ఇక్కడ బీటెక్ పూర్తి చేసిన చైతన్య.. ఎంఎస్ కోసం 7 నెలల కిందట లండన్ వెళ్లాడు. లండన్‌లో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని.. 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి వెళ్లారు. నిమజ్జనం అనంతరం తిరిగి వస్తుండగా రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషి తేజ మృతి చెందారు. ప్రమాదం గురించి సోమవారం రాత్రి కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. చైతన్య, రిషి తేజ మృతితో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# విద్యాపరంగా నాణ్యత పెంచడానికి నేను ఏంచేయాలి

పెండ్లిమర్రు డిగ్రీ కళాశాల విద్యార్థుల సూచనలు కోరిన మంత్రి


పెండ్లిమర్రు ఆదర్శ డిగ్రీ కళాశాలను ప్రారంభించిన మంత్రి లోకేష్



**కడప సెప్టెంబర్ 02:-** కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రులో రూ.12కోట్ల రూసా నిధులతో నిర్మించిన ఆధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. పిఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి లోకేష్ బిఎ ఎకనమిక్స్ ద్వితీయ సంవత్సరం తరగతి గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... భావిభారత పౌరులను తయారు చేయడంలో విద్యాశాఖ కీలకమైనది, కష్టమైనది అయినా భావిభారత పౌరులను తయారుచేసే విద్యాశాఖను కోరి తీసుకున్నా. విద్యాపరంగా నాణ్యత పెంచడానికి మంత్రిగా నేను ఏంచేయాలో చెప్పాల్సిందిగా సూచనలు అడిగారు. విద్యార్థులు స్పందిస్తూ ఫ్యాకల్టీ పెంచాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కళాశాల సమీపంలో బస్టాప్ ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మించాలని విద్యార్థులు విజ్ఞప్తిచేశారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం తమకు చాలా ఉపయోగకరంగా ఉందని విద్యార్థినులు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, యోగి వేమన యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ అల్లం శ్రీనివాసరావు, విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చింత కొమ్మ దిన్నే గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు

స్మార్ట్ కిచెన్ విధానంను పరిశీలించ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



**చెన్నూరు సెప్టెంబర్ 02:-** కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మదిన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని వినూత్నంగా స్మార్ట్ కిచెన్ ల ద్వారా జరుగుతున్న తయారీ విధానం ను, స్మార్ట్ కిచెన్ ద్వారా వంటల తయారీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నకు సంబంధించిన యాప్ ద్వారా పర్యవేక్షణ ను మంత్రి కి వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి.స్మార్ట్ కిచెన్ విధానంను అభినందించిన మంత్రి నారా లోకేష్ జిల్లా వ్యాప్తంగా పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రూ.12.54 కోట్ల తో 33 స్మార్ట్ కిచెన్ షెడ్ ల నిర్మాణం నకు సంబంధించి భూమి పూజ చేసిన రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ ల మంత్రి నారా లోకేష్ స్మార్ట్ కిచెన్ ల ద్వారా చేస్తున్న భోజనం ను రుచి చూసిన మంత్రి నారా లోకేష్ బ్రహ్మాండంగా ఉందంటూ కితాబు ఇచ్చిన మంత్రిజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చింతకొమ్మదిన్నె లో గల స్మార్ట్ కిచెన్ ద్వారా 33 పాఠశాలలకు 1312 మంది విద్యార్థులకు మూడు రూట్ల ద్వారా మూడు వాహనాలతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పంపిణీ కానున్నది.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌స్మార్ట్ కిచెన్ ల ద్వారా వండిన డోక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనము ను వివిధ పాఠశాలలకు తరలించేందుకు ఏర్పాటు చేసిన వాహనాలను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్ గారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చేరుకున్న మంత్రి కి స్వాగతం పలికి ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత,జిల్లా ఎస్ పి ఈ జీ అశోక్ కుమార్, కమలాపురం,కడప శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి,రెడ్డప్ప గారి మాధవి రెడ్డి,ఎం ఎల్ సి రాం భూపాల్ రెడ్డి,జెసి అదితి సింగ్ షాప్ చైర్మన్ రవి నాయుడు.విద్యా శాఖ ఆర్జెడి శామ్యూల్, డి ఈ ఓ షంషుద్దీన్, పంచాయతీ రాజ్ ఎస్ ఈ మద్దెన్న,కడప ఆర్డీవో జాన్ ఎర్విన్,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

# కడప జిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధికి వేగంగా అడుగులు

## టెక్నోడోమ్ ఎల్ఈడీ టీవీ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్, టెక్సానా రేడీమేడ్ దుస్తుల తయారీ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్

## కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ లో ఎగ్జిక్యూటివ్ సెంటర్ భవనం ప్రారంభం

**కడప సెప్టెంబర్ 02:-** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్.. కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఎల్ఈడీ టీవీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా టెక్నోడోమ్ ఎల్ఈడీ టీవీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ కు చేరుకున్న మంత్రి లోకేష్ కు సంస్థ ప్రతినిధులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి ఎల్ ఈడీ టీవీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ను లాంఛనంగా ప్రారంభించారు. శిలఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్లాంట్ లోని లిక్విడ్ క్రిస్టల్ మాడ్యూల్(ఎల్ సీఎమ్) తయారీ విభాగాన్ని, ఫైనల్ అసెంబ్లింగ్ యూనిట్, క్వాలిటీ డిపార్ట్ మెంట్ ను ప్రత్యక్షంగా వీక్షించారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెక్నోడోమ్ సీఎండీ సాకేత్ గౌరవ్, హెచ్ఆర్ మేనేజర్ శివశంకర్ మంత్రి నారా లోకేష్ ను శాలువాతో సత్కరించారు. **రూ.121 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు కల్పించనున్న టెక్నోడోమ్ సంస్థ** ఎలక్ట్రానిక్స్, ఇతర గృహోపకరణాలను తయారుచేసే టెక్నోడోమ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ను 2010న స్థాపించారు. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. దుబాయ్ కు చెందిన టెక్నోడోమ్ గ్రూప్ లో భాగంగా ఈ సంస్థను ఏర్పాటుచేయడం జరిగింది. తమ విస్తరణ ప్రాజెక్టులో భాగంగా కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్టరింగ్ క్లస్టర్ లో టెక్నోడోమ్ సంస్థ రూ.121 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 300 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. టెక్నోడోమ్ సంస్థ తమ విస్తృత ప్రణాళికలో భాగంగా ఏటా 10 లక్షల టీవీలు, 10 లక్షల ఎల్ఈడి మానిటర్లు తయారు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఫ్రిజ్‌లు, ఏసీలు, ఇతర గృహోపకరణాలను ఉత్పత్తి చేసేందుకు రూ.55 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. **రూ.50 కోట్ల పెట్టుబడి, 2,100 మందికి ఉద్యోగాలు కల్పించనున్న టెక్సానా సంస్థ**కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ నార్త్ బ్లాక్ లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. యూనిట్ మొత్తం కలియతిరిగి మహిళా సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేశంలో ప్రముఖ దుస్తుల తయారీ కంపెనీ అయిన టెక్స్ పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ముంబై ప్రధాన కేంద్రంగా పనిచేస్తోంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. 19 సొంత యూనిట్లను కలిగిన టెక్స్ పోర్ట్ సంస్థ.. ఏటా 1.7 కోట్లకు పైగా దుస్తులను ఉత్పత్తి చేస్తోంది. కొప్పర్తిలో తమ అనుబంధ సంస్థ టెక్సానా వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా రూ.50 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు ప్రత్యక్షంగా 2,100 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. **కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో ఎగ్జిక్యూటివ్ సెంటర్ బిల్డింగ్ ను ప్రారంభించిన మంత్రి లోకేష్** కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఎగ్జిక్యూటివ్ సెంటర్ భవనాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.31.50 కోట్ల వ్యయంతో 6.30 ఎకరాల్లో 46,700 చదరపు గజాల విస్తీర్ణంలో ఈ భవనాన్ని నిర్మించడం జరిగింది. జీ ప్లస్ 2 విధానంలో భవనాన్ని నిర్మించారు. ఈ సెంటర్ లో కో-వర్కింగ్ స్పేస్, ఏపీఐఐసీ కార్యాలయం, బిజినెస్ సెంటర్ తో పాటు కన్వెన్షన్ సెంటర్, టెన్నీస్, బ్యాడ్మింటన్ కోర్ట్, పార్కింగ్ వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎస్.సవిత, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, సీనియర్ నేత పుత్తా నరసింహారెడ్డి, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పాల్గొన్నారు.






## ఇడుపులపాయలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.

**- ఇడుపులపాయ జనసేన నాయకులు పోతిరెడ్డి చలపతి**



**వేంపల్లె సెప్టెంబర్ 02:-**పవన్ కళ్యాణ్ కేవలం రాజకీయవేత్త మాత్రమే కాదు, ప్రజల మనసు గెలుచుకున్న నిజమైన నాయకుడు అని ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి. చలపతి అన్నారు. మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వేంపల్లె మండలం ఇడుపులపాయ గ్రామంలో పోతిరెడ్డి చలపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకు ను పులివెందుల జనసేన నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్, కడప రామకృష్ణ , పోతిరెడ్డి చలపతి కలిసి కేకు ను కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఒకరినొకరు కేకు ను తినిపించుకుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేన సైనికులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం గర్వకారణమని పోతిరెడ్డి చలపతి తెలిపారు. స్థానిక వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, నాగమల్లిఖార్జున , లక్ష్మణ్, వెంకటేష్ గురుసాయి, చంద్రమౌళి, కేసరి, యోగి, మారుతి, ప్రసాద్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర నివేదికతో 'సర్వసభ్య సమావేశం' కి రావాలి

**ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ**

**నేడు వేములలో సర్వసభ్య సమావేశం**



**వేముల సెప్టెంబర్ 02:-**వేముల మండలంలో నేడు జరిగే మండల "సర్వసభ్య సమావేశం" కు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశంకి రావాలి అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.మంగళవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ..వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం అనగా ఈరోజు ఉదయం 10:30 గంటలకు వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు జరుగును అని,కావున మండల సాధారణ సర్వసభ్య సమావేశంకు సభ్యులందరూ హాజరు కావాలని మండలంలోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశంకు రావాలి అని పేర్కొన్నారు. వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం కి జెడ్పీటీసీ సభ్యులు,సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో-ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు. ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశం కి,సమయ పాలన పాటించి రావాలన్నారు. మధ్యాహ్నం భోజనం సమావేశం ముగుస్తుంది అని వారు తెలిపారు.

## నూతన డిజిటల్ చార్ట్ అమలు చేయడంలో డిపో మేనేజర్ నిర్లక్ష్యం

- ఉరవకొండ డిపో అధ్యక్షకార్యదర్శులు డిమాండ్



**ఉరవకొండ సెప్టెంబర్ 02:-** నూతన డిజిటల్ చార్ట్ ను వేయుటలో ఉరవకొండ డిపో మేనేజర్ నిర్లక్ష్యాన్ని విడిచిపెట్టి వెంటనే వేయాలని ఏపీ టీటీడీ ఉరవకొండ డిపో కార్మిక పరిషత్ అసోసియేషన్ అధ్యక్షులు మోపిడి బండారు రామాంజనేయులు అలియా స్ సన్నప్పయ్య,సెక్రటరీ వెంకటేశులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీటీటీడీ ఉరవకొండ డిపో కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో హెడ్ క్లర్క్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉరవకొండ డిపోలో డిజిటల్ చార్ట్ 06/12/2023 రోజున ప్రారంభించి ఇప్పటికీ రెండు సంవత్సరాలు పూర్తయిందన్నారు.గత ఆరు నెలల నుంచి డిపోలో ఉద్యోగుల సౌకర్యార్థం డిజిటల్ చార్ట్ వేయాలని డిపో మేనేజర్ దగ్గరికి వెళ్లి పలుమార్లు వినతి పత్రాలు అందజేసి విన్నవించిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికులందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. హెడ్ ఆఫీస్ సర్కులర్ ప్రకారం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ తుంగలో తొక్కుతూ కాలయాపన చేస్తూ డిపో మేనేజర్ డీజిల్ డిజిటల్ చార్ట్ వేయకుండా ఎష్టిఐ చార్ట్ వేస్తాడంటూ ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. డిజిటల్ చార్ట్ వేయకుండా నిర్లక్ష్యం చేస్తే ఈనెల 15,16వ తేదీలలో జరిగే గేట్ మీటింగ్ సమావేశాలలో నల్ల బ్యాడ్జీలు కట్టుకొని ప్లకార్డులతో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## సంచార జాతుల అభివృద్ధికి బిజెపి కృషి

- సంచార జాతుల జిల్లా కన్వీనర్ దొమ్మర శ్రీనివాసులు

**చెన్నూరు సెప్టెంబర్ 02:-** సంచార జాతుల అభివృద్ధి కొరకు బిజెపి ఎంతో కృషి చేస్తుందని అందుకు సంచార జాతుల జిల్లా కన్వీనర్ దొమ్మర శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ, ఆగస్టు 30వ తేదీన విజయవాడలో నిర్వహించిన సంచార జాతుల విముక్తి దినోత్సవం విజయవంతమైందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గతంలో సంచార జాతులకు ఎలాంటి ప్రయోజనం కల్పించలేదని కులం, మతం, ప్రాంతం భాష పేరుతో దేశంలో చీలికలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. అదే సమయంలో అప్పటి దేశ ప్రధాని వాజ్ పేయి దేశవ్యాప్తంగా సంచార జాతులపై అధ్యయనం చేసి విద్య ఉద్యోగాలలో అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రధానమంత్రి మోదీ సంచార జాతులను అనేక రకాలుగా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. బిజెపి ఆధ్వర్యంలోనే సంచార జాతుల అభివృద్ధి సాధ్యపడుతుందని ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ కులాలకు సమానంగా కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, అలాగే విద్యా, ఉద్యోగ రాజకీయలలో 10% శాతం సంచార జాతులకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇప్పుడు ఇస్తున్న 100 యూనిట్లకు బదులు వందల యూనిట్లను సంచార జాతులకు ఇవ్వాలనిఎంపీ ఆర్ కృష్ణయ్య, కె లక్ష్మణ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేదర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంగుటూరి పెద్ద సంజీవ రాయుడు పాల్గొన్నారు.



## పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటా..

- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- జగన్‌కు వేములలో ఘనస్వాగతాన్ని పలికిన వైకాపా శ్రేణులు.



**వేముల సెప్టెంబర్ 02:-**పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం విడుపులపాయలోని వైయస్సార్ సమాధికి నివాళులు అర్పించి పులివెందులకు రోడ్డు మార్గాన వేములకు చేరుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి లకు మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి,జడ్పీటిసి కోకటం వెంకట భయపురెడ్డి,మరక శివకృష్ణారెడ్డి,ఎంపీపీ భర్త చల్లా వెంకటనారాయణలు వైకాపా నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి ఘనస్వాగతాన్ని పలికారు.అనంతరం పలువురు తమ సమస్యలను అర్జీల రూపంలో జగన్ కు అందించగా..ఆ సమస్యలను తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే మండల పరిధిలోని కడప - పులివెందుల ప్రధాన రహదారి సమీపంలో ఉన్న దుర్గన్న గారి పల్లి,అమ్మాయిగారి పల్లి,కొత్తపల్లి,గొందిపల్లి,వేల్పుల గ్రామాల వద్ద పిల్లలు,మహిళలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి విచ్చేసి సెల్ఫీలు తీసుకుంటూ జై జగన్ - జై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పుట్టిన రోజు వేడుకలు.

- పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి
- జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



**వేంపల్లె సెప్టెంబర్ 02:-**జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తి అని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ పేర్కొన్నారు. మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా దాసరి రవిశంకర్ కార్యాలయంలో జనసేన సైనికులతో కలిసి దాసరి రవిశంకర్ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలో ఆయన అభిమానులకు, కార్యకర్తలకు ఉత్సాహం నింపుతూ పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చక్రాయపేట మండలం కె.వడ్డెపల్లె గ్రామంలో దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో కె. వడ్డెపల్లె గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కేవలం రాజకీయవేత్త మాత్రమే కాదు, ప్రజల మనసు గెలుచుకున్న నిజమైన నాయకుడు అని ప్రశంసించారు. సమాజంలోని బలహీన వర్గాల కోసం పోరాడుతూ, తన వ్యక్తిగత సౌకర్యాలను పక్కన పెట్టి ప్రజాసేవనే ధ్యేయంగా తీసుకుని ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆయన మాటల్లోనే కాదు, పనుల్లోనూ నిజాయితీ స్పష్టంగా కనిపిస్తుంది. ఇటువంటి నాయకుడు ఈ తరం యువతకు ఒక స్ఫూర్తి. ఆయన ఉన్నతమైన ఆలోచనలు, త్యాగం, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుందని అన్నారు. ఇలాంటి నాయకుడి పుట్టిన రోజును జరుపుకోవడం ప్రతి ఒక్కరికి గర్వకారణమని దాసరి రవిశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగమల్లిఖార్జున, హరినాద్, వెంకటేష్, కిరణ్, దశరథ, రమేష్ బాబు, తిరుమలేసు, వేణుగోపాల్, లోకేష్, వీర మహిళలు శ్వేత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రైల్వే కోడూరు సెప్టెంబర్ 02:-** రైల్వే కోడూరు పట్టణంలోని టోల్‌గేట్ ఇంద్ర బస్ స్టాండ్ వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని అభిమానులు, పార్టీ కార్యకర్తలు అట్టహాసంగా జరిపారు. ఈ సందర్భంగా 54 కేజీల కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం పేదలకు అల్పాహారం, ఇడ్లీతో పాటు ప్రత్యేకంగా చికెన్ వండి వడ్డించడం జరిగింది.జనసేన పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు. పవన్ కళ్యాణ్ సమాజంలో బలహీన వర్గాలకు అండగా నిలుస్తారని, ఆయన సేవా కార్యక్రమాల ప్రేరణతో తమ ప్రాంతంలో కూడా ఈ విధమైన పుణ్యకార్యాలు చేయడం సంతోషంగా ఉందని పార్టీ నాయకులు తెలిపారుమార్కెట్ యార్డ్ డైరెక్టర్ కనుపర్తి ఈశ్వరయ్య మరియు టిడిపి నాయకులు నార్జాల హేమరాజ్, పోతురాజు సుమన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నార్జాల దాశరధి, నల్లంశెట్టి యానాదయ్య , ముద్దపోలు రామసుబ్బయ్య, ఉత్తరాది శివకుమార్, వరికుటి నాగరాజు, గల్లా నాగమనెయ్య, మర్రి రెడ్డి ప్రసాద్, శ్రీకారం ప్రకాష్,గిరిధర్, అంకిశెట్టి మణి, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు,ఆరి సురేష్, గుర్రంకొండ వంశీ, ఆలం నాగభూషణం,కొమ్మ మనోహర్, కేశంశెట్టి జనార్ధన్, రమేష్, ఆది, వెంకటేష్, దాము, పల్లపు సుబ్బరాయుడు, రాజనాల చంద్ర, చేన్నంశెట్టి వెంకటరమణ, సింగిరి రాజా, పాల్గొన్నారు.

# షాంఘై సదస్సులో దౌత్య విజయం !



షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్షంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు- పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చూనిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్ఫాం, ట్రాన్స్ఫామ్ ఆర్పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం.

# చొరబాట్ల పేరిట ప్రజాస్వామ్యానికి తూట్లు



కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గౌహతీలో మాట్లాడుతూ, చొరబాటుదారులను రక్షించేవారు అసోంను పాలించలేరని విలక్షణమైన ప్రకటన చేశారు. రాహుల్ గాంధీ ఓట్ అధికార యాత్రను ఘుసోటియా (చొరబాటుదారుల) అధికార యాత్రగా పేరు మార్చాలంటూ ఎద్దేవా చేశారు. ఆ ప్రకటన పార్టీ వర్గాల నుంచి హర్షధ్వానాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ అది ఆయన హిపోక్రసీ తప్ప మరేమీ కాదు. చొరబాటు అనే పదాన్ని అధికార రాజకీయాలకు ఒక సాధనంగా మార్చిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీయే. దశాబ్దాలుగా అక్రమ వలసల సమస్య అసోంను కుదిపివేస్తున్నది. ఆరేళ్లపాటు జరిగిన అసోం ఆందోళన 1995 అసోం ఒప్పందంతో ముగిసింది. ఇది రాష్ట్ర జనాభా సమతుల్యతను కాపాడేందుకు ఇచ్చిన ఓ గొప్ప హామీ పత్రం. దాని ప్రధాన నిబంధన సుస్పష్టంగా ఉంది. 1971 మార్చి 25 తర్వాత బంగ్లాదేశ్ నుంచి అసోంలోకి ప్రవేశించిన వారందరినీ, వారి మతంతో సంబంధం లేకుండా బహిష్కరించాలన్నదే ప్రధాన నిబంధన. అధికారంలో ఉన్న ఏ పార్టీకీ ఆ నిబంధనను నీరుగార్చే నైతిక హక్కు లేదు. అయినా, ఒప్పందాన్ని అక్షరాలా పూర్తి స్ఫూర్తితో అమలు చేస్తామని హామీతో అసోంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పూర్తిగా అందుకు విరుద్ధంగా చేసింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిర్వహించిన నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్‌ఆర్‌సి) కసరత్తు పౌరసత్వం ప్రశ్నకు చివరి జవాబుగా ప్రచారం జరిగింది. చాలా ఏళ్ల కసరత్తు తర్వాత తుది జాబితానుంచి దాదాపు 19 లక్షల మంది పేర్లు తొలగించబడ్డాయి. వీరిలో బంగ్లాదేశ్ నుంచి సరిహద్దు దాటి భారతదేశంలోకి వచ్చిన హిందువులే ఎక్కువ. బిజెపికి ఇది రాజకీయంగా అసౌకర్యంగా ఉంది. బిజెపి ఎల్లప్పుడూ ముస్లింలను చొరబాటుదారులుగా, హిందువులను శరణార్థులుగా చిత్రీకరించింది. కానీ ఎన్‌ఆర్‌సి వాస్తవికత ఈ అపోహను తుంగలోకి తొక్కింది. దీంతో దీనిని అంగీకరించే బదులు ఆ పార్టీ పౌరసత్వ చట్టాన్ని సవరించేందుకు తొందరపడి, అపఖ్యాతి పాలైన పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)ను తీసుకువచ్చింది. పొరుగుదేశాల నుంచి వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం ఇవ్వడం ద్వారా, అసోం ఒప్పందం ప్రకారం బహిష్కరించాలని డిమాండ్ చేసిన చొరబాటుదారులను కచ్చితంగా చట్టబద్ధం చేసేందుకు బిజెపి ప్రయత్నించింది. ఆరేళ్ల పాటు రూ. 1600 కోట్లు ఖర్చు చేసిన తర్వాత సవరించిన ఎన్‌ఆర్‌సిని సవరించాలని బిజెపి పట్టుబట్టింది. ఒకపక్క అమిత్ షా చొరబాటుదారులను రక్షించడం కోసం కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పిస్తుండగా, ఆయన పార్టీ ప్రభుత్వం, చట్టం ఆధారంగా కాకుండా, మతపరమైన గుర్తింపు ఆధారంగా ఎంపికచేసి రక్షించడంలో బిజీగా ఉంది. అసోం పోరాటానికి ద్రోహం జరిగింది. తమ భూమిని, సంస్కృతిని కాపాడుకునేందుకు డిమాండ్ చేస్తూ జరిగిన ఆందోళనలో వేలాది మంది అస్సామీ యువకులు ప్రాణాలను అర్పించారు. ఉద్యమానికి నాయకత్వం వహించిన ఆల్ అసోం స్టూడెంట్ యూనియన్ (ఆసు) ఈ ఒప్పందంపై చిత్తశుద్ధితో సంతకం చేసింది. ఈ రోజుకీ ఆసు 1971 తర్వాత వచ్చిన హిందువులు, ముస్లింలు అందరూ అసోం నుంచి తప్పనిసరిగా వెళ్లాలని దృఢంగా చెబుతోంది. కానీ, బిజెపి ఎన్నికల్లో ప్రయోజనం కోసం ఒప్పందాన్ని వాడుకుని, ఆ తర్వాత తన మతపరమైన ఎజెండాకు అనుగుణంగా దానిని పక్కనపెట్టింది. 2016 అసోం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో బిజెపి ఈ ఒప్పందాన్ని అక్షరాలా, పూర్తిగా స్ఫూర్తితో అమలు చేస్తామని వాగ్దానం చేసింది. కానీ, 9 సంవత్సరాల తర్వాత కూడా ఆ ఒప్పందం కాగితాలకే పరిమితమైంది. దానికి బదులుగా విస్తృత మోసం ఆవిష్కృతమైంది. భయాన్ని సృష్టించేందుకు ఓ కమ్యూనిటీని చొరబాటుదార్లుగా ముద్రవేయడం, అదే సమయంలో ఇతరులకు చట్టబద్ధతను కల్పించడం. ఇది పాలన కాదు రాజకీయపరమైన మోసం. అసోంలో ప్రస్తుతం నెలకొన్న కఠినమైన నిజం ఏమిటంటే, చొరబాటుదారులు అనే సాకు బెంగాలీ మాట్లాడే ముస్లింలను బయటి వ్యక్తులుగా చిత్రీకరించడానికి ఓ ఆయుధంగా మారింది. ముస్లింలే లక్ష్యంగా చేసుకుని ప్రచారం సాగిస్తూ, సామూహిక తొలగింపులు ఓటర్ల పేర్ల తొలగింపు ఘుస్పేటియాస్ అనే ముద్రవేసి ప్రచారం నిరంతరం సాగుతోంది. మరీ దారుణం ఏమిటం, ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేద కుటుంబాలను బుల్డోజర్ల ద్వారా వెళ్లగొట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. వారికి పునరావాసం లేకుండా చేసింది. ర్యాలీలలో బిజెపి నాయకులు చొరబాటు దారులను కొట్టడం, దాడి చేయడంతోపాటు, గట్టి గుణపాఠం నేర్పిస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. అధికార పక్షం అనుమతితోనే జనాల్ని రెచ్చగొట్టే పని సాగుతోంది. ఇంత చేస్తున్నా ఒక్క చొరబాటుదారుడిని కూడా దేశం నుంచి బహిష్కరించలేదు. భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌తో దౌత్యపరమైన ఒప్పందం కోసం కృషి చేయలేదు. బహిష్కరణలను అమలు చేసేందుకు ఓ యంత్రాగాన్ని ఏర్పాటు చేయలేదు. అందుకు కారణం చొరబాటుదారుడు శాశ్వత ఎన్నికల సమయంలో దిష్టబొమ్మలా చాలా ఉపయోగపడుతూ ఉండడమే. లక్షలాది మందికి ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులను జారీ చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఆ పత్రాలను అదే ప్రభుత్వం పౌరసత్వం రుజువుగా అంగీకరించడానికి నిరాకరిస్తోంది. ఇది అనుమానాలకు తావు ఇస్తోంది. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? విశ్వాసంతో ఆ పత్రాలు అంగీకరించిన సామాన్యుడా? వాటిని జారీ చేసిన అధికారులా? పేదలకు ఓటు హక్కు లేకుండా చేస్తూ బిజెపి తన నిజమైన లక్ష్యాన్ని బయటపెట్టింది. సరిహద్దుల భద్రతే కాదు, దానికి మద్దతు ఇవ్వని వర్గాల ఓటరు జాబితాపై కోతపెడుతున్నారు. ఎన్నికల కమిషన్ కూడా ఈ ఆటలో భాగస్వామిగా మారింది. పారదర్శకత లేకుండా పేర్లను కొట్టివేసింది. తటస్థంగా ఉండడానికి బదులు అధికార పార్టీకి పావుగామారి జనాభా గణన అమలు చేసేదిగా కన్పిస్తోంది. అసోం ప్రయోగం ఆ రాష్ట్రానికే పరిమితం కాదు. ఇది జాతీయ వ్యూహంలో భాగం, ఇక్కడ బిజెపి సిద్ధాంతం లేదా విధానంపై ప్రతిపక్ష పార్టీలతో పోరాడానికి ఇష్టపడదు. కానీ, ప్రజాస్వామ్య నియమాలను తారు మారు చేస్తుంది. ఇటీవలి చట్టాలు చూడండి ఏ కోర్టు కూడా వారిని దోషులుగా నిర్ధారించకపోయినా, ఒక నెల కన్నా ఎక్కువ రోజులు నిర్బంధంలో ఉన్న రాజకీయ నాయకులను అనర్హులుగా ప్రకటించడానికి అనుమతించే నిబంధన. ఇది సహజ న్యాయసూత్రాలను ఉల్లంఘించడమే. ఏ ప్రజాస్వామ్యంలోనైనా కేవలం దోషిగా నిరూపింపబడే వరకూ నిందితుడు నిర్దోషి అనే సూత్రం పవిత్రమైనది. నిర్బంధంలో ఉన్నవారిని దోషితో సమానంగా పరిగణించడం దారుణం. ప్రత్యర్థులపై ఎటువంటి కేసును నిరూపించకుండానే వారిని ఎన్నికల రంగం నుంచి వెళ్లగొట్టడానికి బిజెపి ఒక కొత్త ఆయుధాన్ని సృష్టించింది. సమాంతరంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఎన్ఐఎ వంటి కేంద్ర సంస్థలు ప్రతీకార చర్యలకు సాధనాలుగా దిగజారిపోయాయి. రాష్ట్రాలలో ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేయడం, ఎన్నికల ముందు అరెస్ట్ చేయడం, నేరస్థులుగా పేర్కొనడం నిత్యకృత్యంగా మారాయి. కొన్ని కేసులు న్యాయస్థానం ముందు పరీక్షలకు నిలబడతాయి. కానీ అధికార పక్షం లక్ష్యం మాత్రం న్యాయకాదు. ప్రత్యర్థులను బెదిరించడం, అనర్హులను చేయడమే. ఒకప్పుడు ప్రతిష్టాత్మకంగా నిలిచిన ఎన్నికల కమిషన్ నేడు కేవలం ఓ నీడలా మారిపోయింది. అధికార పార్టీ అక్రమాలపై చర్య తీసుకోవడానికి ఇష్టపడకుండా కేవలం, ప్రతిపక్ష పార్టీలపై సాంకేతిక సాకులతో విరుచుకుపడడం సంస్థాగతంగా ఎంత దిగజారిపోయిందో సూచిస్తోంది. ఈ పరిణామాలను గమనిస్తే బిజెపి రాజకీయ ప్రాజెక్టు చర్చ ద్వారా, ప్రజాస్వామ్య ఏకాభిప్రాయం ద్వారా నిర్మింతం కాలేదని స్పష్టమవుతోంది. బిజెపి రాజకీయ ప్రాజెక్టు 1 ప్రతిపక్షాల ఓటర్లను తొలగించడం, 2 మతపరమైన చట్టం ద్వారా ఎంపిక చేసుకున్న చొరబాటు దారులను చట్టబద్ధం చేయడం, 3, వక్రీకరించిన చట్టపరమైన నిబంధనల ద్వారా ప్రతిపక్ష నాయకులను అనర్హులను చేయడం, 4 ప్రతిపక్షాలను వేధించడం, నోళ్లు నొక్కడం, ఏజెన్సీలను ఆయుధాలుగా మార్చుకోవడం, 5 తటస్థంగా నిలిచే సంస్థలను అణగదొక్కడం అన్న సూత్రాలనే అనుసరిస్తున్నట్లు కన్పిస్తోంది. ఫలితంగా అధికారపార్టీ జవాబుదారీతనం నుంచి తప్పించుకుంటోంది. ప్రతిపక్షం నిరంతరం ఆందోళనలు, ముట్టడితో రంగంలో నిలుస్తోంది. ఇది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం సహజ పరిణామం కాదు. నిరంకుశత్వాన్ని ఉద్దేశపూర్వకంగా రుద్దడమే. అమితి షా చొరబాటుదారులపై రంకెలు వేయవచ్చు. కానీ, అంతకంటే అతిపెద్ద చొరబాటు భారత ప్రజాస్వామ్య సంస్థలోకి నిరంకుశత్వం చొరబడడం. అందుకు అసోం నేడు ఒక ప్రయోగశాల. తర్వాత వరుసలో బీహార్, బెంగాల్, భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలు ఉన్నాయి. ఒక ప్రభుత్వం ఇష్టారాజ్యంగా ఓటర్ల తొలగింపులు, ఎంపిక చేసిన చట్టాలు, ఏజెన్సీల ఆధారంగా బెదిరింపులను కొనసాగించిన నాడు ప్రజాస్వామ్యం పునాదులు బలహీనపడిపోతాయి. గుర్తింపును కాపాడుకోవడం విలువ అందరికంటే బాగా తెలిసిన అసోం ప్రజలు తమను తాము ఇలా ప్రశ్నించుకోవాలి. వారు పోరాడి, పొందాలనుకున్న రక్షణ ఇదేనా అని. ప్రస్తుతం అసోంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రేపు తమ రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఏర్పడ వచ్చునని భారతదేశంలోని మిగతా రాష్ట్రాలు గ్రహించాలి. భారత స్వాతంత్ర్య పోరాటం అత్యున్నత ఆశయాలతో సాగింది. అది మతం ఆధారంగా పౌరసత్వాన్ని నిర్వహించే, రాజకీయాల కోసం ఓటర్ల జాబితాల నుంచి అమాయకులను తొలగించే, పోటీ కారణంగా నాయకులను జైలులో పెట్టే దేశం కోసం కాదు. సహజ న్యాయం, న్యాయమైన పాలన అందించే, ప్రజాస్వామ్యం కోసం సాగిన మహాయజ్ఞం. బిజెపి తన కపటత్వం, నిరంకుశ వ్యూహాలతో ఆ దార్శికతకు ద్రోహం చేస్తోంది. నిజమైన ప్రమాదం సరిహద్దు వద్ద చొరబాటు దారుడు కాదు. దేశం లోపల ప్రజాస్వామ్యం క్షీణింపబడడం.

# కృత్రిమ మేధతో ఉపాధికి ఊతం

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం విరివిగా వినిపిస్తున్న సాంకేతికత. రోజురోజుకు కొత్తపుంతలు తొక్కతున్నది ఈ రంగం. వ్యాపార, వాణిజ్య, సేవా రంగాల్లో ఈ కృత్రిమ మేధ చాలా ఉపయోగపడుతున్నది. కృత్రిమ మేధ అంటే యంత్రాలు, ముఖ్యంగా కంప్యూటర్ వ్యవస్థల ద్వారా మానవ మేధస్సులో జరిగే ప్రక్రియలను అనుకరించడం. డేటా సేకరణ, డేటా ఎంట్రీ, కస్టమర్ ఫోకస్డ్ బిజినెస్, ఇ- మెయిల్ ప్రతిస్పందనలు, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, ఇన్వాయిస్ జనరేషన్ వంటి యాంత్రికంగా పునరావృతం చేసే రొటీన్ పనులను ఆటోమేషన్ చేసి పనిలో విసుగుదలను తగ్గించి మనిషి మరింత సృజనాత్మకంగా చేసుకోవాల్సిన పనులకు సమయం కల్పిస్తుంది. అనేక మంది మార్కెట్ పరిశోధకులు ఎఐ సమాజంలో అనేక సానుకూల మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉందని, వాటిలో మెరుగైన ఉత్పాదకత, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్యకు ప్రాప్యత పెరగడం వంటివి ఉన్నాయని అంటున్నారు. కానీ మనం ఇప్పుడే దానికి అనుగుణంగా మారాలి. రోబోలు, సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ అసిస్టెంట్లు, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్, ఆటోమేటెడ్ ఫైనాన్షియల్ ఇన్వెస్ట్‌మెంట్, వర్చువల్ ట్రావెల్ బుకింగ్ ఏజెంట్, సోషల్ మీడియా మానిటరింగ్, మార్కెటింగ్ చాట్ బోట్స్ వంటి రూపాలలో కృత్రిమ మేధ ఇప్పటికే మన నిత్యజీవితంలోకి




ప్రవేశించింది. అది సాంకేతిక అభివృద్ధిలో గుణాత్మకమైన, పరిమాణాత్మకమైన పెద్ద మార్పును సూచిస్తున్నది. మరికొందరు, ఎక్కువగా మానవీయంగా పునరావృతమయ్యే మానవ పని రకాల ఉద్యోగాలలో పనిచేసే వారు, ఎఐ, రోబోటిక్స్ ఒక విధ్వంసకశక్తి అని, ఉద్యోగాల భవిష్యత్తు విషయానికి వస్తే అది ఉద్యోగాలను తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని చెబుతారు. కానీ రోబోలు, ఎఐ టెక్నాలజీలు చాలా కొత్త వృత్తులను సృష్టించగలవు, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి. మన దైనందిన జీవితాలను సులభతరం చేస్తాయి, మరింత సౌకర్యవంతంగా చేస్తాయి. కానీ ఎఐ ప్రతికూల శక్తిగా కాకుండా సానుకూల శక్తిగా ఉండటంవైపు మొగ్గు చూపుతోంది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షంగా ప్రజల పక్షం
బుధవారం,
03 సెప్టెంబర్ 2025



# ఆసియా కప్‌లో నంబర్ వన్‌గా సూర్యకుమార్ యాదవ్..



సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. అంతకు ముందు సూర్యకుమార్ యాదవ్ నంబర్ వన్ అయ్యే ఛాన్స్ ఉంది. 2025 ఆసియా కప్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో సహా మొత్తం ఏడుగురు ఆటగాళ్లను ఓడించే అవకాశం ఉంది. టీ20 ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్ రేసు ఇది. ఇందులో సూర్యకుమార్ యాదవ్ నంబర్ 1 కావడానికి కొన్ని అడుగుల దూరంలో ఉన్నాడు.పురుషుల టీ20 ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్ బ్యాట్స్‌మన్ నజీబుల్లా జద్రాన్ అత్యధిక సిక్సర్లు (13) బాదాడు. ఈ ఆటగాడు 8 మ్యాచ్‌ల్లో 35.20 సగటుతో 176 పరుగులు కూడా చేశాడు. ఆసియా కప్‌లో భారత్ తరపున రోహిత్ శర్మ అత్యధిక సిక్సర్లు బాదాడు. రోహిత్ 9 మ్యాచ్‌ల్లో 12 సిక్సర్లు బాదాడు. అతని తర్వాత 10 మ్యాచ్‌ల్లో 11 సిక్సర్లు బాదిన విరాట్ కోహ్లీ వచ్చాడు. టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నాడు. 5 మ్యాచ్‌ల్లో 8 సిక్సర్లు బాదాడు. రాబోయే ఆసియా కప్‌లో అతను సులభంగా నంబర్ వన్ అవ్వగలడు. రాబోయే ఆసియా కప్‌లో సూర్యకుమార్ యాదవ్ కేవలం 6 సిక్సర్లు మాత్రమే కొట్టాలి. అతను నంబర్ 1 అవుతాడు. అయితే, అతని పోరాటం 12 సిక్సర్లు కొట్టి రెండవ స్థానంలో ఉన్న రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు ఆసియా కప్‌లో ఆడుతున్నారు. నజీబుల్లా జద్రాన్‌కు ఆసియా కప్ కోసం ఆఫ్ఘన్ జట్టులో స్థానం లభించలేదు. కాబట్టి, సూర్య పోరాటం నేరుగా రహ్మానుల్లా గుర్బాజ్‌తో ఉంటుంది. ఇద్దరు ఆటగాళ్లు లాంగ్ షాట్లు ఆడటానికి ప్రసిద్ధి చెందారు.చాలా కాలం తర్వాత తిరిగి వస్తున్నందున సూర్యకుమార్ యాదవ్‌కు ఆసియా కప్ కీలక టోర్నమెంట్. ఐపీఎల్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడ్డాడు. ఆ తర్వాత జర్మనీలో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. సూర్య తన పూర్తి సామర్థ్యంతో ఆడితే, ఆసియా కప్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టడం అతనికి కష్టం కాదు.

# హుక్కా తాగే వాళ్లకే ధోనీ జట్టులో చోటు



## ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు

మిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై ఎప్పుడో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్ళీ వైరల్ అవుతున్నాయి. తన కెరీర్ పతనం వెనుక ధోనీ హస్తం ఉందని పఠాన్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానుల మధ్య చర్చకు దారితీస్తున్నాయి. పఠాన్ ధోనీ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆయన వ్యాఖ్యలు ధోనీని ఉద్దేశించే అన్నాడని స్పష్టంగా తెలుస్తోంది. 2009లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో ఇర్ఫాన్ పఠాన్, తన సోదరుడు యూసుఫ్ పఠాన్‌తో కలిసి జట్టుకు ఒక విజయాన్ని అందించారు. ఆ మ్యాచ్‌లో 28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శన చేసి జట్టును గెలిపించారు. అలాంటి కీలక మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన తర్వాత కూడా పఠాన్‌ను జట్టు నుంచి తొలగించారు. ఈ విషయంపై ఆయన అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగారు. కిర్‌స్టెన్ రెండు కారణాలు చెప్పారని పఠాన్ వెల్లడించాడు.కొన్ని విషయాలు నా చేతుల్లో లేవు" అని కిర్‌స్టెన్ చెప్పారని, తుది జట్టు ఎంపిక కెప్టెన్ చేతుల్లో ఉంటుందని పఠాన్ అన్నాడు. ఆ సమయంలో కెప్టెన్‌గా ధోనీ ఉన్నారని, కాబట్టి నిర్ణయం ధోనీదే అని పరోక్షంగా పేర్కొన్నాడు.జట్టుకు ఏడవ స్థానంలో బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అవసరమని జట్టు భావిస్తోందని కిర్‌స్టెన్ చెప్పారని పఠాన్ తెలిపాడు. తన సోదరుడు యూసుఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కాగా, తాను బౌలింగ్ ఆల్‌రౌండర్‌నని, అందుకే జట్టులో ఇద్దరిలో ఒకరికే అవకాశం ఉందని పఠాన్ వివరించారు. ఈ వ్యాఖ్యలతో పాటు, ఇర్ఫాన్ పఠాన్ ఒక కీలకమైన వాక్యాన్ని జోడించారు. "ఎవరి గదిలోనో హుక్కా ఏర్పాటు చేయడం, దాని గురించి మాట్లాడటం నాకు అలవాటు లేదు. ఈ విషయం అందరికీ తెలుసు." అని అన్నారు. ఈ వ్యాఖ్యలు ధోనీని లక్ష్యంగా చేసుకుని చేసినట్లుగా భావిస్తున్నారు. ఎందుకంటే, గతంలో ధోనీ హుక్కా తాగుతున్న వీడియోలు వైరల్ అయిన సందర్భాలు ఉన్నాయి. అలాగే, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ జార్జ్ బెయిలీ కూడా ఒక ఇంటర్వ్యూలో ధోనీ సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు హుక్కా తాగుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో, హుక్కా తాగే ఆటగాళ్లకే ధోనీ జట్టులో ప్రాధాన్యత ఇచ్చేవారనే ప్రచారం కూడా సోషల్ మీడియాలో ఊపందుకుంది. ఈ వ్యాఖ్యల వల్ల ఇర్ఫాన్ పఠాన్ కెరీర్ అద్భుతంగా ఉన్న సమయంలోనే ముగిసిపోయిందని, మంచి ప్రదర్శన చేసినా జట్టులో చోటు దక్కలేదని అభిమానులు అంటున్నారు. పఠాన్ 2003లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టి, 2007 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును కూడా గెలుచుకున్నారు. కానీ, 2009 తర్వాత అతని కెరీర్ క్రమంగా క్షీణించి, 2020లో రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ పాత వ్యాఖ్యలు ఇప్పుడు తిరిగి వైరల్ కావడంతో క్రికెట్ వర్గాల్లో మళ్ళీ చర్చ మొదలైంది. సౌరవ్ గంగూలీ కెప్టెన్సీలో టీమిండియా తరపున అరంగేట్రం చేసిన ఇర్ఫాన్ పఠాన్ 29 టెస్టులు, 120 వన్డేలు, 24 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 2007 టీ20 ప్రపంచ కప్ గెలవడంలో ఇర్ఫాన్ పఠాన్ కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత భారత టీ20 జట్టులో అతనికి పెద్దగా అవకాశం రాలేదు.

# రోహిత్ శర్మ రికార్డును బద్దలుకొట్టిన మహ్మద్ వసీం



ఆసియా కప్‌నకు ముందు యుఏఈ టీ20 కెప్టెన్ మహ్మద్ వసీం అద్భుతంగా రాణించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతోన్న ట్రై-సిరీస్ మ్యాచ్‌లో ఈ కుడిచేతి వాటం బ్యాటర్ 37 బంతుల్లో 67 పరుగులు చేసి 6 సిక్సర్లు బాదాడు. దీంతో రోహిత్ శర్మ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.అంతర్జాతీయ టీ20లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మహ్మద్ వసీం నిలిచాడు. కెప్టెన్‌గా, అతని బ్యాట్ నుంచి 110 సిక్సర్లు వచ్చాయి. ఇది ప్రపంచ రికార్డు.టీ20 కెప్టెన్‌గా 105 సిక్సర్లు కొట్టిన రోహిత్ శర్మను మహ్మద్ వసీం అధిగమించాడు. టీ20 కెప్టెన్‌గా 100 కంటే ఎక్కువ సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లు ఈ ఇద్దరు మాత్రమే.ముహమ్మద్ వసీం టీ20ల్లో అద్భుతమైన రికార్డును కలిగి ఉన్నాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 80 మ్యాచ్‌ల్లో 38 కంటే ఎక్కువ సగటుతో 2859 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ కూడా 150 కంటే ఎక్కువ. వసీం %u%20 ఇంటర్నేషనల్‌లో 3 సెంచరీలు, 23 హాఫ్ సెంచరీలు చేశాడు.ముహమ్మద్ వసీం పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో జన్మించాడు. 16 సంవత్సరాల వయస్సు వరకు, ఈ ఆటగాడు పంజాబ్‌లోని మియాన్ చన్ను వీధుల్లో టేప్ బాల్ క్రికెట్ ఆడేవాడు. ఆ తర్వాత, 2017 సంవత్సరంలో, అతను యూఏఈకి వెళ్లాడు. అక్కడ అతను సేల్స్‌మ్యాన్‌గా పనిచేయడం ప్రారంభించాడు. క్లబ్ క్రికెట్ కూడా ఆడాడు. అతని ప్రతిభను ముదస్సర్ అలీ గుర్తించాడు. వసీంకు రెసిడెన్సీ వీసా కూడా లభించింది. 2023 సంవత్సరంలో, ఈ ఆటగాడు యూఏఈకి టీ20 కెప్టెన్ అయ్యాడు. అదే సంవత్సరంలో ఒక క్యాలెండర్ సంవత్సరంలో 100 సిక్సర్లు కొట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు.

# కన్నీటి పర్యంతమైన కరోలినా ముచోవా




ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెన్నిస్ స్టార్, 11వ సీడ్ కరోలినా ముచోవా మైదానంలోనే కన్నీటి పర్యంతమైంది.ప్రేక్షకుల గ్యాలరీలో మాజీ ప్రియుడు కనిపించడంతో తీవ్ర భావోద్వేగానికి గురైంది. గత గురువారం సోరానా క్రిస్టియానాతో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో ముచోవా 1-4తో వెనుకంజలో నిలిచిన సమయంలో అకస్మాత్తుగా సర్వ్ చేయకుండా ఆగిపోయింది. ప్రేక్షకుల వైపు సైగ చేస్తూ.. కన్నీళ్లు తుడుచుకుంటూ కనిపించింది. ఆటను తిరిగి ప్రారంభించే ముందు చైర్ అంపైర్‌కు క్షమాపణలు కూడా చెప్పింది. ఈ అనూహ్య ఘటనతో అంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ముచోవా ఎందుకు ఏడ్చిందనేది తెలియక అయోమయానికి గురయ్యారు.బాధను భరిస్తూనే ఆటను కొనసాగించిన ముచోవా అద్వితీయమైన ప్రదర్శనతో విజయాన్ని సొంతం చేసుకుంది. 7-6, 6-7, 6-4 తేడాతో మూడు సెట్లను గెలుచుకుని ముందడుగువేసింది. మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న ముచోవా.. ఏడ్వడానికి గల కారణాన్ని వెల్లడించింది. తన మాజీ ప్రియుడు ప్రేక్షకుల మధ్య కూర్చుని ఉండటంతోనే భావోద్వేగానికి గురైనట్లు తెలిపింది. 'టెన్నిస్‌కు సంబంధించిన కారణం కాదు. నాకు ఎదురుగా నా మాజీ ప్రియుడు కూర్చున్నాడు. కొన్నిసార్లు అతను ఉండకూడని చోట కనిపిస్తాడు. నేను అతన్ని వెళ్ళిపోమని చెప్పాను. మొదట అతను వెళ్ళలేదు. కానీ తర్వాత నా బాధను చూడలేక వెళ్ళిపోయాడు. అతన్ని చూస్తూ ఆటపై దృష్టి పెట్టడం కష్టంగా అనిపించింది.'అని ముచోవా చెప్పుకొచ్చింది. ఈ టోర్నీలో ముచోవా క్వార్టర్ ఫైనల్ చేరింది. తొలి రౌండ్‌లో అమెరికా స్టార్ వీనస్ విలియమ్స్, రెండో రౌండ్‌లో సొరానా క్రిస్టియా, మూడో రౌండ్‌లో లిండా నోస్కోవా, నాలుగో రౌండ్‌లో మార్తా కోస్ట్యూక్‌ను ఓడించి టోర్నీలో ముందడుగు వేసింది.



# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ సంచలనం సృష్టించాడు. తాజాగా పాకిస్థాన్, యూఏఈతో జరుగుతున్న ట్రై సిరీస్?లో రషీద్ వరల్డ్ రికార్డు కొట్టాడు. తాజాగా యూఏఈతో జరిగిన మ్యాచ్?లో 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్?గా రషీద్ ఖాన్ చరిత్ర సృష్టించాడు. తాజా మ్యాచ్?లో 3 వికెట్లతో రషీద్.. 165 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. దీంతో ఇంటర్నేషనల్ టీ20లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. 2015లో అరంగేట్రం చేసిన రషీద్ ఇప్పటిపరకు 98 మ్యాచ్?ల్లో ఆడాడు. ఇందులో 6.07 ఎకనమీతో 165 వికెట్లు నేల కూల్చాడు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ స్టార్ పేసర్ టిమ్ సౌథీ 164 వికెట్లను అధిగమించాడు. 126 మ్యాచ్?ల్లో 164 వికెట్లు పడగొట్టాడు. కాగా, 2025 ఆసియా కప్‌కు సన్నాహకంగా అఫ్గాన్, పాకిస్థాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్లు ముక్కోణపు సిరీస్ ఆడుతున్నాయి. టోర్నమెంట్‌లో మూడవ జట్టు యుఏఈ. సోమవారం ఆతిథ్య జట్టుతో జరిగిన మ్యాచ్?లో రషీద్ ప్రపంచ రికార్డులో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్?లో యూఏఈని ఓడించడంలో అతడు బంతితో కీలక పాత్ర పోషించాడు. తన నాలుదు ఓవర్ల కోటాలో 21 పరుగులిచ్చి, మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే మూడో వికెట్‌తో, రషీద్ అదుదైన ఘనత సాధించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 188 పరుగులు చేసింది. సెదికుల్లా ఆతల్ (54 పరుగులు), ఇబ్రహీం జర్దాన్ (63 పరుగులు) హాఫ్ సెంచరీలు చేశారు. అజ్మతుల్లా (20), కరిమ్ జనద్ (23) నాటౌట్ చివర్లో మెరుపులు మెరిపించారు. అనంతరం 189 ఛేదనలో దిగిన యూఏఈ, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 150 పరుగులకు పరిమితం అయ్యింది. దీంతో 38 పరుగుల తేడాతో అఫ్గాన్ మ్యాచ్?లో విజయం సాధించింది.

# గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు



టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత క్రికెట్‌లో మోస్ట్ స్టైలిష్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అని అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ పర్యటన అనంతరం టీమిండియా నెల రోజుల పాటు విశ్రాంతి దొరికింది. ఆసియా కప్ 2025తోనే టీమిండియా మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనుంది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుండగా.. విశ్రాంతి సమయాన్ని ఆటగాళ్లతో పాటు కోచ్‌లు ఆస్వాదిస్తున్నారు. తాజాగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లోని ఓ మ్యాచ్‌కు గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. ఈ సందర్భంగా అతను రాపిడ్ ఫైర్ క్వశ్చన్ రౌండ్‌లో పాల్గొన్నాడు. శుభ్‌మన్ గిల్‌ను మోస్ట్ స్టైలిష్ బ్యాటర్‌గా పేర్కొన్నాడు. క్లచ్‌గా సచిన్ టెండూల్కర్, స్పీడ్‌కు జస్‌ప్రీత్ బుమ్రా, దేశీబాయ్‌గా విరాట్ కోహ్లీ, గోల్డెన్ ఆర్మ్‌గా నితీశ్ రాణా, మిస్టర్ కన్‌స్టిస్టెంట్‌గా రాహుల్ ద్రవిడ్, రన్ మెషీన్‌గా లక్ష్మణ్, మోస్ట్ ఫన్నీ ప్లేయర్‌గా రిషభ్ పంత్ పేర్లను సూచించాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా జహీర్ ఖాన్ పేరు పేర్కొన్నాడు. డెత్ ఓవర్ స్పెషలిస్ట్‌గా బుమ్రాను ఎంచుకోవాలని ఉన్నా.. అతనికి స్పీడ్ ట్యాగ్ ఇచ్చానని తెలిపాడు. టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మకు గంభీర్ ఎలాంటి ట్యాగ్ ఇవ్వకపోవడం గమనార్హం. గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో టీమిండియా మిశ్రమ ఫలితాలను ఎదుర్కొంది. టెస్ట్‌ల్లో ఘోర పరాజయాలు చవిచూసిన టీమిండియా.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు ఆసియా కప్ 2025లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. ఆసియా కప్‌లో విజేతగా నిలిస్తే ఎలాంటి మార్పులు లేకుండా ఆ జట్టునే టీ20 ప్రపంచకప్ 2026కు సిద్ధం చేయనున్నారు. గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత సీనియర్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా జట్టు నుంచి నిష్క్రమిస్తున్నారు. ముందుగా రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోగా.. రోహిత్, కోహ్లీ వారం వ్యవధిలోనే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు.

# చెలరేగిన టీమిండియా చిచ్చర పిడుగు సంజు శాంసన్

కేరళ క్రికెట్ లీగ్‌లో సంజు శాంసన్ ప్రతిభ కొనసాగుతోంది. కొచ్చి బ్లూ టైగర్స్ తరపున ఆడుతున్న శాంసన్ మొదటి మ్యాచ్‌లో కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ ఇన్నింగ్స్ తర్వాత, సంజు దూకుడుగా ఆడడం ప్రారంభించాడు. 2025 ఆసియా కప్ జట్టులో ఎంపికైన తర్వాత కీలకమైన సమయంలో అతను శుభ్‌మాన్ గిల్‌తో కలిసి ఓపెనింగ్ స్థానం కోసం పోటీని ఎదుర్కొంటున్నాడు. కొల్లాం సెయిలర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ ప్రారంభించిన సంజు శాంసన్ కేవలం 51 బంతుల్లో 7 సిక్సర్లు, 14 ఫోర్లతో 121 పరుగులు చేశాడు. ఆ తర్వాత, త్రిస్సూర్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో శాంసన్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. 46 బంతుల్లో 9 సిక్సర్లు, 4 ఫోర్లతో 89 పరుగులు చేశాడు. తిరువనంతపురం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన ప్రదర్శించిన సంజు శాంసన్ 37 బంతుల్లో 5 సిక్సర్లు, 4 ఫోర్లతో 62 పరుగులు చేశాడు. అలెప్పీ రిప్పల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజు శాంసన్ బ్యాట్‌తో 9 సిక్సర్లు, 2 ఫోర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 41 బంతుల్లోనే 83 పరుగులు చేశాడు. అంటే సంజు శాంసన్ గత నాలుగు ఇన్నింగ్స్‌లలో 50ం స్కోర్లు సాధించాడు. అలాగే, ఈసారి తన బ్యాట్‌తో 30 సిక్సర్లు, 24 ఫోర్లు కొట్టాడు. ఆ ద్వారా అతను 5 ఇన్నింగ్స్‌లలో మొత్తం 368 పరుగులు చేశాడు. ఈ ఊపుతో, ఆసియా కప్‌కు సిద్ధమవుతున్న సంజు శాంసన్ %ఖాూజు% పిచ్‌పై కూడా తుఫాన్ బ్యాటింగ్‌ను ఆశించవచ్చు.



# మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి




## నటి కృతి సనన్ వెల్లడి

హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం -టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు- తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందఅని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.

# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి

## పుష్పతో పోలుస్తూ నెట్టింట కామెంట్స్

బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్ట్‌లు వెలువెడుతున్నాయి. ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి శీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు- చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా




ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి.. రెండింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకాశం ఇవ్వడం గౌరవంగా ఉంది. 2023లో నాకు 'ఘాటి' గురించి చెప్పారు. ఆసక్తిగా అనిపించింది. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇదీ ఒకటవుతుందని తెలిపారు. 'పుష్ప', 'ఘాటి'లపై దర్శకుడు క్రిష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నేను ఏ సినిమా తీసినా సొసైటీ-పై నిబద్ధతతోనే తీస్తాను. 'పుష్ప' సినిమా ఒక వ్యక్తి స్వాగ్‌ను చూపుతూ తీసిన చిత్రం. అల్లు అర్జున్ అందులో అద్భుతంగా నటించారు. సుకుమార్ దాన్ని గొప్పగా చిత్రీకరించారు. వైల్డ్‌ఫైర్ అనే దాన్ని ప్రపంచానికి చూపించారు. అది ఒకతరహా.. 'ఘాటి' మరో రకమైన చిత్రం. ప్రస్తుతం సమాజంలో గంజాయి వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. ఈ గంజాయి స్మగ్లింగ్ వెనక చాలా జరుగుతుంది. దీనికి ఎంతోమంది బలైపోతున్నారు. ఈ అంశంపై నేను దీన్ని రూపొందించానని తెలిపారు.

# పవన్ బర్త్ డే స్పెషల్... 'ఓజీ' నుంచి అదిరిపోయే గ్లింప్స్...



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు 'ఓజీ' చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా నుంచి ఓ పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను మంగళవారం విడుదల చేసింది. ఈ గ్లింప్స్, సినిమాపై ఉన్న అంచనాలను అమాంతం పెంచేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.

యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో ఈ చిత్రం గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో పవన్ కల్యాణ్‌ను మునుపెన్నడూ చూడని రీతిలో అత్యంత పవర్‌ఫుల్‌గా చూపించారు. విజువల్స్, నేపథ్య సంగీతం సినిమా ఏ స్థాయిలో ఉండబోతోందో తెలియజేస్తున్నాయి. అభిమానుల నుంచి ఈ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.

ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.

కాగా, ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.


# అనిరుధ్ చేతుల్లోకి ఖైదీ-2 సంగీతం

తమిళ హీరో కార్తీ, తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ . 2019లో విడుదలైన ఈ చిత్రం కార్తీ కెరీర్‌లో మంచి విజయాన్ని నమోదు చేసింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడు రాబోతుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. కూలీ సినిమా విడుదల తర్వాత ఖైదీ 2 ఉండబోతుందని దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఇప్పటికే ప్రకటించాడు. దీంతో త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ సినిమా సంగీత దర్శకుడికి సంబంధించిన ఒక విషయం ప్రస్తుతం హాట్‌టాప్‌కిగా మారడంతో పాటు- అభిమానులలో అందోళనకి గురిచేస్తుంది. ఇంతకీ ఆ విషయం ఏమిటంటే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. తన తదుపరి సినిమాలన్నింటికీ అనిరుధ్ రవిచందర్‌తోనే కలిసి పనిచేస్తానని సంచలన ప్రకటన చేశాడు. అనిరుధ్ రిటైర్ అయ్యేంతవరకు మరొకరితో పనిచేయబోనని లోకేష్ తెలిపాడు. దీంతో లోకేష్ చేసిన వ్యాఖ్యలు 'ఖైదీ' అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. 'ఖైదీ' మొదటి భాగం బ్లాక్ బస్టర్ హిట్ కావడానికి ముఖ్య కారణం సంగీత దర్శకుడు సామ్ సి.ఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్. పాటలు లేని ఈ చిత్రానికి సామ్ అందించిన బీజీఎం ప్రాణం పోసింది. ముఖ్యంగా కార్తీ బిర్యానీ తినే సీన్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అయితే సినిమాకే హైలైట్‌గా నిలిచింది. దీంతో 'ఖైదీ 2'లో కూడా సామ్ సి.ఎస్. మ్యాజిక్‌ను మరోసారి చూస్తామని అభిమానులు ఆశించారు. అయితే సడన్‌గా లోకేష్ మాత్రం నేను అనిరుధ్‌తో తప్ప ఇంకా ఎవరితో పని చేయనని చెప్పడం మూవీ లవర్స్‌ని అందోళన పరుస్తుంది. అనిరుధ్ గొప్ప సంగీత దర్శకుడే అయినప్పటికీ 'ఖైదీ' మొదటి భాగంలో సామ్ సి.ఎస్. సృష్టించిన బీజీఎం స్థాయిని ఆయన అందుకోగలరా అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు- 'ఖైదీ 2' చిత్రం మరింత ఆలస్య మయ్యే అవకాశాలు ఉన్నాయని కూడా వార్తలు వస్తున్నాయి. లోకేష్ 'కూలీ' తర్వాత రజనీకాంత్, కమల్ హాసన్‌లతో ఒక భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించే పనిలో ఉన్నారని, అలాగే నటు-డిగా కూడా అరంగేట్రం చేయబోతున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 'ఖైదీ 2' ఎప్పుడు మొదలవుతుందనేది ఆసక్తికరంగా మారింది.



# బాలీవుడ్ సినిమా ప్రకటించిన వర్మ.. మనోజ్ బాజ్‌పేయ్‌తో వర్మ హారర్ కామెడీ!

ఒకప్పుడు తన సినిమాలతో భారతీయ చిత్ర పరిశ్రమలో కొత్త ట్రెండ్ సృష్టించిన సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మళ్లీ తన పాత ఫామ్‌ను అందుకునే ప్రయత్నంలో ఉన్నారు. చాలా కాలం తర్వాత బాలీవుడ్‌లో ఓ ఆసక్తికరమైన ప్రాజెక్టును ప్రకటించారు. తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'సత్య' చిత్ర హీరో మనోజ్ బాజ్‌పేయ్‌తో కలిసి ఆయన మరోసారి పనిచేయబోతున్నారు. వీరిద్దరి కలయికలో 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే హారర్ కామెడీ సినిమా రాబోతున్నట్లు వర్మ అధికారికంగా వెల్లడించారు.ఈ చిత్రంలో మనోజ్ బాజ్‌పేయ్




సరసన కథానాయికగా జెనీలియా నటించనుంది. సినిమా కథాంశాన్ని కూడా వర్మ స్వయంగా తెలిపారు. ఓ పోలీస్ స్టేషన్‌లో ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ చేతిలో హతమైన గ్యాంగ్‌స్టర్, దెయ్యంగా మారి అక్కడే తిరుగుతుంటే ఎలాంటి విచిత్ర పరిస్థితులు ఏర్పడతాయనే ఆసక్తికరమైన పాయింట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు వివరించారు. హారర్ చిత్రాలు తీయడంలో సిద్ధహస్తుడైన వర్మ, ఈసారి దానికి కామెడీని జోడించి కొత్త ప్రయోగం చేయబోతున్నారు.రామ్ గోపాల్ వర్మ, మనోజ్ బాజ్‌పేయ్ కాంబినేషన్‌కు బాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు ఉంది. వీరిద్దరి కలయికలో గతంలో 'సత్య', 'కౌన్', 'శూల్' వంటి విజయవంతమైన చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు చాలా సంవత్సరాల విరామం తర్వాత ఈ ఇద్దరూ కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై సినీ వర్గాల్లో అంచనాలు పెరుగుతున్నాయి. గత కొంతకాలంగా భిన్నమైన, వివాదాస్పద చిత్రాలు తీస్తున్న వర్మ, ఇప్పుడు మళ్లీ ప్రముఖ నటీనటులతో కలిసి మెయిన్ స్ట్రీమ్ సినిమా చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

# 100 కోట్ల దిశగా 'లోకా' ..

కల్యాణి ప్రియదర్శన్ .. 2017లోనే వెండితెరపైకి అడుగుపెట్టింది. అప్పటి నుంచి తనకి నచ్చిన కథలను మాత్రమే ఎంచుకుంటూ ముందుకు వెళుతోంది. తండ్రి ప్రియదర్శన్ గొప్ప దర్శకుడు అయినప్పటికీ, తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును కోరుకుంటూ అడుగులు వేస్తోంది. అందువల్లనే ఆమె కెరియర్ కాస్త స్లోగా ఉందేమో అని కూడా అనిపించకమానదు. అలాంటి కల్యాణికి ఇప్పుడు ఒక ఒక భారీ హిట్ తగిలిందనే అనుకోవాలి. ఆ సినిమా పేరే 'లోకా: చాప్టర్ 1- చంద్ర'. డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఆగస్టు 28వ తేదీన థియేటర్లకు వచ్చింది. కల్యాణి ప్రియదర్శన్ తో పాటు నెస్లెన్ .. శాండీ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, రిలీజ్ రోజునే హిట్ టాక్



తెచ్చుకుంది. కాన్సెప్ట్ కొత్తగా ఉందని చెప్పుకుంటున్నారు. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రధానమైన బలంగా నిలిచిందనే టాక్ వినిపిస్తోంది. విడుదలైన 4 రోజుల్లోనే ఈ సినిమా రికార్డుస్థాయి వసూళ్లను రాబట్టడం విశేషం. ఈ సినిమాను 30 కోట్ల బడ్జెట్ తో నిర్మించారు. అయితే 4 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 66 కోట్ల మార్క్ ను టచ్ చేసింది. ప్రస్తుతం ఈ సినిమా స్పీడ్ చూస్తుంటే, 100 కోట్ల మార్క్ ను టచ్ చేయడానికి ఎక్కువ సమయం పట్టదని అంటున్నారు. కల్యాణి ప్రియదర్శన్ ఇంతవరకూ 15 సినిమాలు చేసినప్పటికీ, అసలైన హిట్ ఈ సినిమాతోనే పడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి మలయాళ ఇండస్ట్రీ ఈ ఏడాది మరో హిట్ ను తానా ఖాతాలో వేసుకుందన్న మాట.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656